KR TV

మన క్రాంతి

ఇది వాస్తవ పత్రిక...


WE ARE HIRING!
+91 928 104 1008
Content Writers
District Reporters
Mandal Reporters
Advertising Executives
Constituency Reporters
Male & Female Reporters
APPLY NOW
Email Your Resume To:
krtv.md@gmail.com


Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

సంపుటి: 01 సంచిక 264 | మంగళవారం 26 ఆగస్టు 2025 | ఎడిటర్ : సందెపల్లి క్రాంతి కుమార్ | పేజీలు: 8 | వెల: 3 రూ/-


## ఏపీ హైకోర్టుకు ముగ్గురు జడ్జిల బదిలీ



2 లో

దేశవ్యాప్తంగా హైకోర్టులకు చెందిన న్యాయమూర్తుల బదిలీలపై సుప్రీంకోర్టు కొలీజియం సంచలన నిర్ణయం తీసుకుంది. మొత్తం 14 రాష్ట్రాల హైకోర్టులకు చెందిన పలువురు న్యాయమూర్తులను బదిలీ చేస్తూ సిఫారసులు చేసింది.

## కాంగ్రెస్ హామీలపై ప్రజలు బుద్ధిచెప్పాలి : కేటీఆర్



2 లో

- కాంగ్రెస్ హామీలతో మోసం: కేటీఆర్ ఆరోపణ
- రైతు బంధు, రైతు భీమా లేకుండా పాలన
- ప్రజలే తగిన గుణపాఠం చెప్తారు
- బీజేపీ ఎంపీల మౌనంపై ప్రశ్న



2 లో

# మోదీ ప్రభుత్వం ఓటు హక్కును హరిస్తోంది

# మీనాక్షి నటరాజన్ తీవ్ర వ్యాఖ్యలు

- బీజేపీ కౌంటర్ ఇచ్చిన టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్
- బీజేపీ ఓటు చోరీతో ఎంపీ సీట్లు గెలిచింది: మంత్రి కొండా సురేఖ
- ప్రజలకు పథకాలు వివరించడమే లక్ష్యం: వేం నరేందర్ రెడ్డి
- బీఆర్ఎస్ నేతల వల్లే యూరియా కొరత: ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి

బీసీలకు రిజర్వేషన్లు ఇవ్వడం మోదీ ప్రభుత్వానికి ఇష్టం లేదని, ప్రజల ఓటు హక్కును హరించేందుకు ప్రయత్నిస్తున్నదని కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్ ఆరోపించారు. వరంగల్ జిల్లా వర్ధన్నపేట వద్ద జరిగిన జనహిత పాదయాత్ర సందర్భంగా ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు.

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేస్తోందని, బీసీ రిజర్వేషన్ల కోసం సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీలో ధర్నా చేసిన విషయాన్ని ఆమె గుర్తు చేశారు. ఈ అంశంపై రాహుల్ గాంధీ కూడా పోరాటం చేస్తున్నారని చెప్పారు. బీహార్‌లో ఓటర్ల జాబితాల్లో ఓట్లు గల్లంతయ్యినదే దీనికి నిదర్శనమని తెలిపారు.

రాష్ట్రపతి అభ్యర్థిగా ఉన్న జస్టిస్ సుదర్శన్ రెడ్డిపై బీజేపీ నేతలు విమర్శలు చేయడాన్ని ఆమె తీవ్రంగా ఖండించారు. ప్రజల అభిప్రాయాన్ని అణిచివేయడమే బీజేపీ అసలు లక్ష్యమని ఆమె మండిపడ్డారు.

బీజేపీ కౌంటర్ ఇచ్చిన టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్

జనహిత పాదయాత్రలో మాట్లాడిన టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, కేంద్ర ఎన్నికల సంఘం తమ ఆధీనంలో లేదని తెలిపారు. ఓట్ల గల్లంతు విషయంపై తమను నిలదీయడం అభాసుపాలు చేస్తుందని, బీజేపీ అధికారంలో ఉన్నందున బీజేపీ నేతలే లెక్కలు తేల్చాలన్నారు. బీజేపీ నాయకుడు బండి సంజయ్ బీసీ కాదు అని ఆరోపిస్తూ, బీసీల కోసం పోరాడని వ్యక్తి బీసీగా ఎలా పరిగణించబడతారని ప్రశ్నించారు.

బీజేపీ ఓటు చోరీతో ఎంపీ సీట్లు గెలిచింది: మంత్రి కొండా సురేఖ

బీజేపీ ఓటు చోరీ ద్వారానే తెలంగాణలో ఏడు ఎంపీ సీట్లు గెలిచిందని, ఈ ఆరోపణలపై కేంద్ర ప్రభుత్వం విచారణ జరపాలని మంత్రి కొండా సురేఖ డిమాండ్ చేశారు. ప్రజల మద్దతు కోల్పోయిన బీజేపీ, దొంగ మార్గాల్లో గెలుపుని సాధించిందని ఆరోపించారు. అధికారంలో ఉన్న పార్టీ పాదయాత్ర చేస్తే, అది ప్రజల నమ్మకానికి సంకేతమని పేర్కొన్నారు. పాదయాత్రలో మంత్రి కొండా సురేఖ, కాంగ్రెస్ నేతలు డ్యాన్స్ చేసి సందడి చేశారు.

## ‘ఓజీ’ నటుడితో ప్రేమలో పడిన మెగా బ్యూటీ



10లో

మలయాళ యంగ్ బ్యూటీ ఐశ్వర్య లక్ష్మి అందరికీ సుపరిచితమే. ఈ అమ్మడు ‘జందుకలుండే నత్తిల్’ సినిమాతో ఇండస్ట్రీకి ఎంట్రీ ఇచ్చింది. ఆ తర్వాత తమిళ, మలయాళ చిత్రాల్లో నటించి ప్రేక్షకులను మెప్పించింది. ఇక ఇటీవల ‘మామన్’ మూవీతో వచ్చి బ్లాక్ బస్టర్ హిట్‌ను తన ఖాతాలో వేసుకుంది. ప్రస్తుతం ‘సంబరాల ఏటిగట్టు’ సినిమాతో టాలీవుడ్ ఇండస్ట్రీకి ఎంట్రీ ఇవ్వబోతుంది.

## కడియం శ్రీహరిపై తాటికొండ రాజయ్య విమర్శలు



2 లో

స్టేషన్ ఘన్‌పూర్ మాజీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి తాటికొండ రాజయ్య మరోసారి కడియం శ్రీహరి పై విమర్శల దాడి చేశారు. సోమవారం తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడుతూ, కడియం శ్రీహరి ఘన్‌పూర్ అభివృద్ధిని నెపంగా చూపుతూ కాంగ్రెస్‌లో చేరినట్టు తనే స్వయంగా చెప్పారని రాజయ్య గుర్తు చేశారు. ఈ వ్యాఖ్యల ఆధారంగా ఆయనను అనర్హుడిగా ప్రకటించాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు.

## నక్సలైట్ల పేరుతో గిరిజనుల్ని చంపుతున్నారు : సీపీఐ నేత డి. రాజా



నక్సలైట్ల పేరుతో గిరిజనులపై హత్యలు జరుగుతున్నాయి అని సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి. రాజా ఆరోపించారు. ప్రకాశం జిల్లాలో మీడియాతో మాట్లాడిన ఆయన, అటవీ భూములను కార్పొరేట్ కంపెనీలకు అప్పగించేందుకు కేంద్ర హోంమంత్రి అమిత్ షా నాయకత్వంలో గిరిజనులను టార్గెట్ చేస్తూ హత్యలు చేస్తున్నారని మండిపడ్డారు. నక్సలైట్ ముద్ర వేసి వనవాసుల హక్కులను హరించడమే లక్ష్యంగా కేంద్రం ముందుకెళ్తోందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

2 లో

## వివాహిత అనుమానాస్పద మృతి భర్తతో పాటు నలుగురిపై కేసు నమోదు



2 లో

వివాహిత అనుమానాస్పద మృతి – భర్తతో పాటు నలుగురిపై కేసు నమోదు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేటలో ఓ వివాహిత అనుమానాస్పదంగా మృతిచెందిన ఘటన కలకలం రేపుతోంది. ఈ కేసులో ఆమె భర్తతో పాటు మరో ముగ్గురిపై పోలీసులు ఆదివారం కేసు నమోదు చేశారు.

పూర్తి వివరాల్లోకి వెళితే.. ఖమ్మం జిల్లా కల్లూరు మండలం ముచ్చవరం పంచాయతీకి చెందిన పూల లక్ష్మీ ప్రసన్న (33)కు పదేళ్ల క్రితం ఖాన్‌ఖాన్‌పేటకు చెందిన పూల నరేష్‌బాబుతో వివాహం జరిగింది. వారికి ఇద్దరు పిల్లలు – ఓ కుమార్తె, ఓ కుమారుడు ఉన్నారు. గత కొన్నేళ్లుగా ఈ దంపతుల మధ్య ఇంటి గొడవలు సాగుతున్నాయి. ఈ నేపథ్యంలో నరేష్‌బాబు, తన అక్క దాసరి విజయలక్ష్మితో కలిసి అశ్వారావుపేట పట్టణంలోని కోనేరుబజార్‌లో నివాసం కొనసాగిస్తున్నారు.

## కేటీఆర్‌కు ఆ దమ్ముందా.. ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి స్ట్రాంగ్ ఛాలెంజ్




2 లో

మాజీ మంత్రి కేటీఆర్‌కు కాంగ్రెస్ భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. హైదరాబాద్‌ను కేసీఆర్ కనిపెట్టినట్లు కేటీఆర్ మాట్లాడటం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు. కేటీఆర్ ఎందుకు ఇలా మాట్లాడుతున్నారో అర్థం కావడం లేదని విమర్శించారు. కేసీఆర్ హయాంలో హైదరాబాద్‌లో నాలుగు ఫ్లై ఓవర్లు, దుర్గం చెరువు సెల్ఫీ పాయింట్ తప్పా ఏలాంటి అభివృద్ధి జరగలేదని గుర్తుచేశారు. సోమవారం గాంధీభవన్‌లో ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మీడియాతో మాట్లాడారు.

## నేటి మాట

మెదడులో ఒక ఆలోచన పుట్టి, అది మనసు నమ్మగలిగితే దానిని ఖచ్చితంగా సాధించగలరు



స్వామి వివేకానంద

## కమిషన్ బకాయిలను విడుదల చేయాలంటూ రేషన్ డీలర్ల సంఘం ఆందోళన

- ఐదు నెలలుగా కమిషన్ లేకుండాపోవడం ఆర్థిక భారం
- సన్నబియ్యం పంపిణీ జరిగినా చెల్లింపులు జాప్యం
- ఎన్నికల హామీలను అమలు చేయాలని డిమాండ్
- నెలవారీ వేతనాల విషయమై ప్రభుత్వ నిర్లక్ష్యంపై ఆవేదన
- గన్నీ సంచుల బకాయిల చెల్లింపులపై ఆగ్రహం
- బకాయిల కారణంగా రేషన్ దుకాణాల నిర్వహణ కష్టంగా మారిందని సంఘం వాదన



2 లో

రాష్ట్ర రేషన్ డీలర్లకు ప్రభుత్వం వెంటనే కమిషన్ బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ, రేషన్ డీలర్ల సంఘం సోమవారం ఆందోళన నిర్వహించింది. హైదరాబాద్ సోమాజిగూడలోని పౌర సరఫరాల శాఖ కార్యాలయం వద్ద పెద్ద సంఖ్యలో డీలర్లు చేరుకుని అదనపు డైరెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు.

## మైసూరు జిల్లాలో దారుణం

### ప్రియురాలిని జెలటిన్ స్టిక్‌తో హత్య చేసిన యువకుడు



2 లో

మైసూరు జిల్లాలో చోటుచేసుకున్న ఘోరమైన సంఘటనలో, ఒక యువకుడు తన ప్రియురాలిని దారుణంగా హత్య చేసిన ఘటన వెలుగు చూసింది. హునసూరు తాలూకాలోని గెరసనహల్లి గ్రామానికి చెందిన 20 ఏళ్ల మహిళ రక్షితను, ఆమె ప్రియుడు సిద్ధరాజు లాడ్జికి తీసుకెళ్లి, నోట్లో జెలటిన్ స్టిక్ పెట్టి పేల్చి హతమార్చాడు.

## కడియం శ్రీహరిపై తాటికొండ రాజయ్య విమర్శలు



స్టేషన్ ఘన్‌పూర్ మాజీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి తాటికొండ రాజయ్య మరోసారి కడియం శ్రీహరి పై విమర్శల దాడి చేశారు. సోమవారం తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడుతూ, కడియం శ్రీహరి ఘన్‌పూర్ అభివృద్ధిని నెపంగా చూపుతూ కాంగ్రెస్‌లో చేరినట్టు తనే స్వయంగా చెప్పారని రాజయ్య గుర్తు చేశారు. ఈ వ్యాఖ్యల ఆధారంగా ఆయనను అనర్హుడిగా ప్రకటించాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు.

కడియం ప్రజల వ్యతిరేకతను తట్టుకోలేకే అప్రూవర్‌గా మారారని విమర్శించిన రాజయ్య, ఘన్‌పూర్ అభివృద్ధి కడియానికి ఇప్పుడెందుకు గుర్తొచ్చిందని ప్రశ్నించారు. ఆయన మాటల్లో, “కడియానికి వ్యక్తిగత అభివృద్ధి తప్ప, ఘన్‌పూర్ అభివృద్ధిలో ఆసక్తి లేదు” అని వ్యాఖ్యానించారు.

కడియం శ్రీహరి తన రాజకీయ వారసురాలిగా తన కుమార్తెను అభిరూచించడం రాజకీయ ఉద్దేశంతోనే జరిగిందని రాజయ్య అభిప్రాయపడ్డారు. అదేవిధంగా, ఆయనపై అవినీతికి సంబంధించి గంభీర ఆరోపణలు చేస్తూ, బినామీల పేర్లపై కోట్లాది రూపాయలు వెనకేసుకున్నారని చెప్పారు.

రాజ్యాంగాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌పై ఉందని, అలాంటప్పుడు అవసరమైతే కోర్టును ఆశ్రయించాల్సి వస్తుందని రాజయ్య హెచ్చరించారు.

## వివాహిత అనుమానాస్పద మృతి భర్తతో పాటు నలుగురిపై కేసు నమోదు

మొదటి పేజీ తరువాయి



మరణం ఎలా జరిగింది?

ఆదివారం తెల్లవారుజామున లక్ష్మీ ప్రసన్న ఇంట్లో పనిచేస్తుండగా జారిపడి తలకు, నుదిటి భాగాలకు గాయాలయ్యాయని భర్త నరేష్‌బాబు తెలిపారు. వెంటనే ఆమెను స్థానిక ప్రైవేట్ ఆస్పత్రికి తీసుకెళ్లారు. అక్కడి వైద్యులు మెరుగైన చికిత్స కోసం రాజమండ్రికి రిఫర్ చేయగా, ఆమె చికిత్స పొందుతూ అక్కడ మృతిచెందినట్లు ఎస్పై టీ. యయా తీ రాజు తెలిపారు.

మృతిపై కుటుంబ సభ్యులకు అనుమానాలు

ఆసుపత్రిలో శరీరంపై కనిపించిన గాయాలు, శారీరకంగా క్షీణించిపోవడం చూసి లక్ష్మీ ప్రసన్న మృతిపై కుటుంబ సభ్యులు అనుమానాలు వ్యక్తం చేశారు. దీంతో మృతురాలి తండ్రి ముదిగొండ వెంకటేశ్వరరావు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో నరేష్‌బాబుతో పాటు విజయలక్ష్మి, దాసరి భూలక్ష్మి, దాసరి శ్రీనివాసరావులపై పోలీసులు కేసు నమోదు చేశారు. ప్రస్తుతం పోలీసులు కేసును అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు.

## కేటీఆర్‌కు ఆ దమ్ముందా..

### ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి స్ట్రాంగ్ ఛాలెంజ్



మొదటి పేజీ తరువాయి

బరాబర్‌గా స్థానిక సంస్థల ఎన్నికలు పెడతాం.. 42శాతం బీసీ రిజర్వేషన్ ఇస్తామని సవాల్ విసిరారు. పార్టీ మారిన పది మంది ఎమ్మెల్యేలు రాజీనామా చేసి ఎన్నికలకు వెళ్లే దమ్ముందా అని కేటీఆర్ అంటున్నారని.. పదేళ్లలో 60 మంది ఎమ్మెల్యేలు పార్టీ మారితే.. అప్పుడు మీ దమ్ముకు దుమ్ము పట్టిందా.? అని సెటైర్లు గుప్పించారు. హైదరాబాద్‌లో ఎక్కువ మంది ఎమ్మెల్యేలు గెలిచిన గులాబీ పార్టీకి.. పార్లమెంట్‌లో బీఆర్ఎస్‌కి సున్న వచ్చిందని దెప్పిపొడిచారు. కంటోన్మెంట్‌లో గులాబీ పార్టీ మూడో స్థానానికి దిగజారిందని విమర్శించారు. మీడియా సమావేశాలు మూడు పూటలా పెట్టకపోతే.. ప్రజలు మర్చిపోతారని కేటీఆర్ అనుకుంటున్నారని ఎద్దేవా చేశారు. కేటీఆర్ పతివ్రత మాటలు మాట్లాడుతున్నారని ఆక్షేపించారు. హైదరాబాద్‌ను మీ కుటుంబం వాడుకొని.. ఆర్థికంగా ఎదిగిందని విమర్శించారు. చంద్రబాబు, వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఉన్నప్పుడు కూడా హైదరాబాద్ అభివృద్ధి కుంటు పడలేదని చెప్పుకొచ్చారు ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి.

హరీష్‌రావు ఆరోగ్య శాఖ మంత్రిగా ఉన్నప్పుడు డెంగ్యూ మరణాల సంఖ్య ఉందని గుర్తుచేశారు. కేవలం రేవంత్ రెడ్డి హయాంలో మాత్రమే డెంగ్యూ వస్తోందని.. ఎప్పుడూ లేదన్నట్లు హరీష్‌రావు మాట్లాడటం విడ్డూరంగా ఉందని సెటైర్లు గుప్పించారు. వర్షాకాలం వచ్చిందంటే.. డెంగ్యూ వస్తుందని తెలిపారు. ఓబీసీలకు రిజర్వేషన్ కావాలనే తాము ప్రయత్నాలు చేస్తున్నామని ఉద్ఘాటించారు. లోకల్ బాడీ ఎన్నికల్లో ఏ ప్రభుత్వం ఏం చేసిందో తెలుస్తోందని తెలిపారు. బీజేపీకి పది మంది ఎమ్మెల్యేలు లేరని.. స్థానిక సంస్థల్లో సగం స్థానాలు ఎలా వస్తాయని ప్రశ్నల వర్షం కురిపించారు ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి.

ఎట్టి పరిస్థితుల్లోనైనా బీసీ రిజర్వేషన్ అమలు చేయాలని సబ్ కమిటీ వేశామని నొక్కిచెప్పారు. బీసీలపై బీజేపీ, బీఆర్ఎస్‌లకు చిత్తశుద్ధి ఉంటే.. 42శాతం పార్టీ పరంగా ఇస్తామని ప్రకటించాలని ఛాలెంజ్ చేశారు. రేవంత్‌రెడ్డిని బీజేపీ ఎంపీలు కాపాడితే.. తెలంగాణ నంబర్ వన్ అయ్యేదని..మెట్రో ఫేజ్- 2 వచ్చేదని స్పష్టం చేశారు. తెలంగాణకి రావాల్సిన వాటాను గుజరాత్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు కేంద్ర ప్రభుత్వం పంపుతోందని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ఆరోపించారు.

## సార్.. మమ్ముల్ని ఉపయోగించుకోండి.. మీ వెనకాలే ఉంటాం: ఎంపీ అరవింద్




బీజేపీలో కొత్త వారిని చేర్చుకోవాల్సిన అవశ్యకత ఉందని ఎంపీ ధర్మపురి అరవింద్ అభిప్రాయం వ్యక్తం చేశారు. నిజామాబాద్ అంటేనే బీజేపీ బలంగా ఉన్న పార్లమెంట్.. రామ్ చందర్ రావు విద్యావేత్త కాబట్టి ఆయనకు అభద్రతా భావం ఉండదన్నారు. సోమవారం నిజామాబాద్‌లో జరిగిన బీజేపీ బూత్ స్థాయి కార్యకర్తల సమావేశానికి బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామ్ చందర్‌రావు హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఎంపీ అరవింద్ మాట్లాడుతూ.. ‘ పార్టీలో కొత్త వారిని చేర్చుకోండి. సార్.. మీరు మమ్మల్ని ఉపయోగించుకోండి. మేము మీ వెనకాలే ఉంటాం. నిజామాబాద్ అంటేనే బీజేపీ బలంగా ఉన్న పార్లమెంట్. రాష్ట్ర పార్టీలో జాయినింగ్ పెంచి పార్టీనీ బలోపేతం చేసే బాధ్యత రామచంద్ర రావుపై ఉంది. రాకేష్ రెడ్డి గెలిచే వ్యక్తి అని ఆనాడే పార్టీ పెద్దలకు నేను చెప్పి కాషాయ పార్టీలో జాయిన్ అవ్వాలని ఇన్వైట్ చేశా.

పార్టీలో చేరాలని రాకేష్ రెడ్డి కుటుంబంతో సహా ఢిల్లీ వచ్చారు. ఆయన మర్డర్ చేశాడని ఎవరో అప్పటి జనరల్ సెక్రటరీకి కంప్లైంట్ చేశారంట. దీంతో ఆయన చేరిక ఆ రోజు ఆగింది. మళ్లీ వారు ఎంక్వైరీ చేస్తే రాకేష్ రెడ్డిపై ఎటువంటి మర్డర్ కేసు లేదని తేలింది. ఆనాడు ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి జాయినింగ్ ను కొంత మంది అడ్డుకునే కుట్ర చేశారు. పార్టీని ఎవడి అయ్యా కోసం కాదు.. కార్యకర్తల కొరకు అధికారంలోకి తేవాలి. పార్టీని ఎదగకుండా ఆపే వాడు అంటే నాకు పడదు’ అని పేర్కొన్నారు

## మైసూరు జిల్లాలో దారుణం: ప్రియురాలిని జెలటిన్ స్టిక్‌తో హత్య చేసిన యువకుడు



మైసూరు జిల్లాలో చోటుచేసుకున్న ఘోరమైన సంఘటనలో, ఒక యువకుడు తన ప్రియురాలిని దారుణంగా హత్య చేసిన ఘటన వెలుగు చూసింది. హునసూరు తాలూకాలోని గెరసనహళ్లి గ్రామానికి చెందిన 20 ఏళ్ల మహిళ రక్షితను, ఆమె ప్రియుడు సిద్ధరాజు లాడ్జికి తీసుకెళ్లి, నోట్లో జెలటిన్ స్టిక్ పెట్టి పేల్చి హతమార్చాడు.

పోలీసుల కథనం ప్రకారం, రక్షితకు కేరళకు చెందిన వ్యక్తితో వివాహం కాగా, బిలికేరె గ్రామానికి చెందిన సిద్ధరాజుతో ఆమెకు వివాహేతర సంబంధం కొనసాగుతున్నది. ఈ క్రమంలో సిద్ధరాజు ఆమెను తొలుత ఒక పొలానికి, తర్వాత మైసూరులోని లాడ్జికి తీసుకెళ్లాడు. అక్కడ ఈ దారుణానికి పాల్పడ్డాడు.

హత్య అనంతరం, రక్షిత మొబైల్ ఫోన్ పేలడంతో మరణించినట్లు నమ్మించేందుకు సిద్ధరాజు యత్నించాడు. సంఘటన స్థలంలో మొబైల్ శిథిలాలను కిటికీ నుంచి బయటకు విసిరేశానని హొటల్ సిబ్బందికి చెప్పాడు. అయితే వారు శిథిలాలను వెతికినా ఏ ఆధారాలు లభించకపోవడంతో అనుమానం వ్యక్తమయ్యింది.

హొటల్ సిబ్బంది ఇచ్చిన సమాచారం మేరకు పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని, సిద్ధరాజును అదుపులోకి తీసుకున్నారు. విచారణలో అతడు రక్షితను జెలటిన్ స్టిక్ సహాయంతో హత్య చేసినట్టు ఒప్పుకున్నాడు.

పేలుడు పదార్థాన్ని ఫోరెన్సిక్ నిపుణులు పరిశీలిస్తున్నారు. పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు కొనసాగిస్తున్నట్టు తెలిపారు.

## కమిషన్ బకాయిలను విడుదల చేయాలంటూ రేషన్ డీలర్ల సంఘం ఆందోళన



రాష్ట్ర రేషన్ డీలర్లకు ప్రభుత్వం వెంటనే కమిషన్ బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ, రేషన్ డీలర్ల సంఘం సోమవారం ఆందోళన నిర్వహించింది. హైదరాబాద్ సోమాజిగూడలోని పౌర సరఫరాల శాఖ కార్యాలయం వద్ద పెద్ద సంఖ్యలో డీలర్లు చేరుకుని అదనపు డైరెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు.

ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు నాయిని కోటి రాజు మాట్లాడుతూ, గత ఐదు నెలలుగా సన్నబియ్యం పంపిణీపై కమిషన్ లభించకపోవడంతో డీలర్లకు తీవ్ర ఆర్థిక భారం తప్పడం లేదన్నారు. దుకాణాల నిర్వహణ ఖర్చులు అధికమవుతున్నప్పటికీ ఆదాయం లేక ఇబ్బందులు పెరిగినట్లు వివరించారు.

అలాగే, ఎన్నికల సమయంలో డీలర్లకు నెలవారీ వేతనాలు ఇవ్వాలని ప్రభుత్వం హామీ ఇచ్చిందని గుర్తు చేస్తూ, ఆ హామీని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. గన్నీ సంచులకు సంబంధించి బకాయిలు ఇంకా చెల్లించలేదని తెలిపారు.

కొవిడ్ అనంతరం ఒకే డీలర్‌కు మూడు రేషన్ దుకాణాల బాధ్యతలు రావడంతో పనిభారం పెరిగిందని, ఖాళీగా ఉన్న దుకాణాలకు వెంటనే కొత్త డీలర్లను నియమించాలని కోరారు. ప్రస్తుతం క్వింటాల్ బియ్యానికి రూ. 140 కమిషన్ లభిస్తోందని, ఇది సరిపోక పోవడంతో రూ. 300కు పెంచాలని డిమాండ్ చేశారు.

ప్రభుత్వం తమ డిమాండ్లను పట్టించుకోకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని డీలర్ల సంఘం హెచ్చరించింది.

## మోదీ ప్రభుత్వం ఓటు హక్కును హరిస్తోంది : మీనాక్షి నటరాజన్ తీవ్ర వ్యాఖ్యలు

మొదటి పేజీ తరువాయి



ప్రజలకు పథకాలు వివరించడమే

లక్ష్యం: వేం నరేందర్ రెడ్డి

జనహిత పాదయాత్రలో పాల్గొన్న సీఎం ముఖ్య సలహాదారు వేం నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించడమే పాదయాత్ర లక్ష్యమన్నారు. రైతుల కోసం రూ.70వేల కోట్లు ఖర్చు చేసినది తమ ప్రభుత్వమేనని గర్వంగా తెలిపారు.

బీఆర్ఎస్ నేతల వల్లే యూరియా కొరత: ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి

బీఆర్ఎస్ నేతలు కావాలనే యూరియా కొరత సృష్టిస్తున్నారని ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి ఆరోపించారు. రాయపర్తిలో బీఆర్ఎస్‌కు చెందిన సొసైటీ డైరెక్టర్ ఇంట్లో యూరియా నిల్వలు పట్టుబడినట్లు తెలిపారు. రైతులు ఈ నేతల మాటలు నమ్మొద్దని సూచించారు.

## ఏపీ హైకోర్టుకు ముగ్గురు జడ్జిల బదిలీ

దేశవ్యాప్తంగా హైకోర్టులకు చెందిన న్యాయమూర్తుల బదిలీలపై సుప్రీంకోర్టు కొలీజియం సంచలన నిర్ణయం తీసుకుంది. మొత్తం 14 రాష్ట్రాల హైకోర్టులకు చెందిన పలువురు న్యాయమూర్తులను బదిలీ చేస్తూ సిఫారసులు చేసింది.

ఈ క్రమంలో ఆంధ్రప్రదేశ్ హైకోర్టుకు ముగ్గురు జడ్జిలను బదిలీ చేశారు. గుజరాత్, అలహాబాద్, కోల్‌కతా హైకోర్టుల నుంచి జడ్జిలను ఏపీకి పంపుతూ సుప్రీంకోర్టు కొలీజియం సిఫారసు చేసింది.

బదిలీ అయిన న్యాయమూర్తులు: జస్టిస్ మానవేంద్రనాథ్ రాయ్ , జస్టిస్ డి. రమేశ్ , జస్టిస్ సుబేందు సమంత

ఈ ముగ్గురు న్యాయమూర్తులు అమరావతిలోని ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో త్వరలోనే (రేపు లేదా ఎల్లుండి) తమ పదవీ బాధ్యతలు స్వీకరించనున్నారు. ఈ బదిలీలు దేశవ్యాప్తంగా న్యాయ వ్యవస్థలో కీలక మార్పులకు దోహదపడనున్నాయని భావిస్తున్నారు.

## కాంగ్రెస్ హామీలపై ప్రజలు బుద్ధిచెప్పాలి : కేటీఆర్




ఎన్నికల సమయంలో అవాస్తవ హామీలతో ప్రజలను మోసం చేసి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని, ఇప్పుడు వాటి అమలులో పూర్తిగా విఫలమైందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు.

తెలంగాణ భవన్‌లో విలేకరులతో మాట్లాడిన కేటీఆర్, “కాంగ్రెస్ లేనిపోని హామీలు ఇచ్చి గెలిచింది. అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో హామీలను అమలు చేస్తామని చెప్పింది. కానీ ఇప్పటికీ రైతు బంధు లేదు, రైతు భీమా లేదు. ప్రజలతో మోసం చేసిందని స్పష్టంగా తెలుస్తోంది,” అని వ్యాఖ్యానించారు.

ఇటీవల జరిగిన పరిస్థితులను గుర్తుచేస్తూ, “కాంగ్రెస్ మోసం చేసిందని భావిస్తే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలే బుద్ధి చెప్పాలి,” అని ప్రజలకు పిలుపునిచ్చారు.

అలాగే, కాంగ్రెస్ ఇచ్చిన హామీలపై బీజేపీ ఎంపీలు ఎందుకు మౌనం పాటిస్తున్నారని కూడా ఆయన ప్రశ్నించారు.

## ర్యాగింగ్‌కు పాల్పడ్డ ఐదుగురు మెడికోలు సస్పెన్షన్



నిజామాబాద్ : జిల్లాలోని ప్రభుత్వ మెడికల్ కాలేజీలో ర్యాగింగ్ కు పాల్పడిన హౌస్ సర్జన్లు ఐదుగురిపై ఆరు నెలలపాటు సస్పెన్షన్ వేటు పడింది. ఇప్పటికే ర్యాగింగ్ కు పాల్పడిన వైద్య విద్యార్థులపై బాధితులు రాహుల్ రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు నిజామాబాద్ వన్ టౌన్ లో పోలీస్ కేసు నమోదు అయింది.

ర్యాగింగ్ ఘటన రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించడంతో దిద్దుబాటు చర్యల్లో భాగంగా యాంటీ ర్యాగింగ్ కమిటీ భేటీ అయింది. అదనపు కలెక్టర్ అంకిత్, అదనపు డీసీపీ బస్వారెడ్డి , మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ కృష్ణమోహన్ ఆధ్వర్యంలో ఈ మేరకు సమావేశం జరిగింది. ఇందులో ర్యాగింగ్ కు పాల్పడిన ఐదుగురు మెడికోలను సస్పెండ్ చేయాలని నిర్ణయించారు. మెడికల్ కాలేజీ హాస్టల్ భవనం నుంచి శాశ్వతంగా బయటకు పంపించేందుకు చర్యలు చేపట్టారు. పోలీసుల నివేదిక ఆధారంగా భవిష్యత్తులో తుది నిర్ణయాన్ని తీసుకుంటామని ప్రిన్సిపల్ కృష్ణమోహన్ పేర్కొన్నారు.

## నక్సలైట్ల పేరుతో గిరిజనుల్ని చంపుతున్నారు సీపీఐ నేత డి. రాజా



నక్సలైట్ల పేరుతో గిరిజనులపై హత్యలు జరుగుతున్నాయి అని సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి. రాజా ఆరోపించారు. ప్రకాశం జిల్లాలో మీడియాతో మాట్లాడిన ఆయన, అటవీ భూములను కార్పొరేట్ కంపెనీలకు అప్పగించేందుకు కేంద్ర హోంమంత్రి అమిత్ షా నాయకత్వంలో గిరిజనులను టార్గెట్ చేస్తూ హత్యలు చేస్తున్నారని మండిపడ్డారు. నక్సలైట్ ముద్ర వేసి వనవాసుల హక్కులను హరించడమే లక్ష్యంగా కేంద్రం ముందుకెళ్తోందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా ఆయన కేంద్ర ప్రభుత్వంపై విరుచుకుపడుతూ, బీహార్‌లో ఎన్నికల కమిషన్ పూర్తిగా విఫలమైందని, దేశంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో ఉందన్నారు. సీపీఐ సీనియర్ నేత సురవరం సుధాకర్ రెడ్డి మరణం తీరని లోటుగా అభివర్ణించిన డి. రాజా, ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో జస్టిస్ సుదర్శన్ రెడ్డికి పూర్తి మద్దతు ఇస్తామని స్పష్టం చేశారు. విశాఖ ఉక్కు ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ పార్టీ ఉద్యమం కొనసాగుతుందని తెలిపారు.

# ప్రజా సమస్యలపై సిపిఎం పోరుబాట

## గ్రామాలలో అధికారులతో సర్వే నిర్వహించి ఇండ్లు లేని పేదలందరికి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి

మోత్కూర్ 25 ఆగస్టు (క్రాంతి న్యూస్): గ్రామాలలో ఇండ్లు శిధిలావస్థకు చేరి,మొన్న కురిసిన వర్షాలకు కూలిపోయి నిరాశ్రయులైన ఇండ్లు లేని నిరుపేదలందరికి వెంటనే ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చెయ్యాలని, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా పార్టీ పిలుపు మేరకు ప్రజా సమస్యలపై పోరుబాటలో భాగంగా మోత్కూర్ మండలం పాలడుగు గ్రామంలో పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో గ్రామంలో పర్యటించి గ్రామసమస్యల పై పంచాయితీ కార్యదర్శి వెంకటేశ్వర్లు ద్వారా ప్రభుత్వానికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ. ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల మంజూరులో




అర్హులైన పేదలకు చేరలేదని, ఇప్పటికి గ్రామంలో శిధిలావస్థకు చేరిన ఇండ్లలో పేదలు నివశిస్తున్నారని, కొంతమంది ఇండ్లు లేక నిరాశ్రయులుగా ఉన్నారని అన్నారు. ప్రభుత్వం వెంటనే అధికారులతో గ్రామాలలో సర్వే నిర్వహించి అర్హులైన, ఇండ్లులేని పేదలను గుర్తించి ఇందిరమ్మ ఇండ్లు వెంటనే మంజూరు చెయ్యాలని కోరారు. పాత గ్రామంలోని ఎస్సీ కాలనీ నుండి పాత గ్రామ పంచాయితీ వరకు, పబ్బోల గుండ్ల నుండి ఆళ్ల శివప్రసాద్ ఇంటి వరకు సీసీ రోడ్డు నిర్మాణం



చెయ్యాలని, గ్రామంలో హెల్త్ క్యాంప్ నిర్వహించడం తో పాటు దోమల నివారణకు చర్యలు చేపట్టాలని, కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు దడిపల్లి ప్రభాకర్, కొంపల్లి ముత్తమ్మ, శాఖ కార్యదర్శి పిట్టల చంద్రయ్య, సహాయ కార్యదర్శి కొంపల్లి గంగయ్య, చింతకింది సోమరాజు, వడ్డేపల్లి లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

# అవినీతి పాల్పడుతున్న అధికారులపై చర్యలు తీసుకోవాలి

## -బీజేపీ మోత్కూర్ మండల పార్టీ అధ్యక్షులు గుదే మధుసూదన్



మోత్కూర్, 25 ఆగస్టు (క్రాంతి న్యూస్): యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మండల కేంద్రంలోని ఎమ్మార్వో కార్యాలయంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షులు గుదే మధుసూదన్ యాదవ్ ఆధ్వర్యంలో

ఆర్డీవో కృష్ణారెడ్డికి వినతి పత్రం అందజేసిన బిజెపి నాయకులు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మార్వో కార్యాలయంలో ఏ దరఖాస్తు కదలాలన్నా చేతులు తడపాల్సిందే..

రైతుల రెక్కలకష్టం లంచాలకు బలి.కీలకమైన రెవెన్యూ శాఖకు గ్రహణం..

డిజిటల్ రికార్డులు, ఆన్‌లైన్ సేవలు పారదర్శకంగా నిర్వహించడం ఒకటి.. విజిలెన్స్, యాంటీ-కరప్షన్ విభాగాలు రెగ్యులర్‌గా తనిఖీలు చేయడం చేయాలి.. లంచం అడిగిన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలి..

మొత్తం మీద రెవెన్యూ శాఖలో అవినీతి సమస్య ప్రజల దైనందిన జీవితాన్ని నేరుగా ప్రభావితం చేస్తోంది. "లంచం లేకుండా పని జరగదు" అన్న వాదన ఈ శాఖకు అంటుకుపోయింది. పారదర్శకత, సాంకేతికత, కఠిన చర్యలతోనే ఈ సమస్య తగ్గే అవకాశం ఉంది..

"లంచం లేకుండా పని జరగదు".అనే భావన నుంచి ప్రజలను బయటపడవేయగలగాలి.. వినతి పత్రం అందజేసిన వారిలో మాజీ పట్టణ అధ్యక్షులు పోచం సోమయ్య, ఆడెం సుధాకర్ రెడ్డి, ఎన్నారై బీముడి తిరుమల రెడ్డి తదితరులు కలిసి అందజేశారు.

# మట్టి వినాయక ప్రతిమలను పంచిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్

ఆల్విన్ కాలనీ, 25 ఆగష్టు (క్రాంతి న్యూస్): పర్యావరణ హితమే లక్ష్యంగా ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ వినాయక చవితి సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం అందించిన మట్టి వినాయక విగ్రహాలను



డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ గుడ్ విల్ హోటల్ చౌరస్తా వద్ద కార్పొరేటర్ చేతులమీదుగా డివిజన్ ప్రజలకు ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించి భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన, అందమైన సమాజాన్ని ఇవ్వాల్సిన బాధ్యత మనపై ఉంది కావున మట్టి విగ్రహాలను పూజించి వినాయక పండుగ ఘనంగా జరుపుకోవాలని అన్నారు. విగ్రహాల తయారీలో కృత్రిమ రంగులు, విషపదార్థాలు ఉపయోగించడం వల్ల వృక్ష, జంతు జీవనంపై ప్రభావం పడుతుందన్నారు. ప్రకృతిని కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉంది కాబట్టి ప్రజలందరూ మట్టి గణనాథులనే పూజించాలని తెలియచేసారు. కార్యక్రమంలో శివరాజ్ గౌడ్, మల్లేష్, షౌకత్ అలీ మున్నా, లింగం, రాజుగౌడ్, అర్వరవి, సంపత్, ఎస్.ఆర్.పి ఎ. నాగేశ్వర నాయక్, ఎస్.ఎఫ్.ఏ మల్లేష్, జి.ఎచ్.ఎం.సి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కుమారస్వామి జన్మదినం సందర్భంగా 25 మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ

కూకట్ పల్లి, 25 ఆగష్టు (క్రాంతి న్యూస్): సోమవారం కెపిహెచ్బి లోని



కన్యకా పరమేశ్వరి ఆలయంలో చైర్మన్ కుమారస్వామి జన్మదినము సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు వేడుకల్లో పాల్గొని ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు తన సొంత నిధులతో 25 మంది మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ కార్యక్రమం కుమారస్వామి చేతుల మీదుగా నిర్వహించారు... ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించే దిశగా వారికి శిక్షణ తరగతులు నిర్వహించి అనంతరం కుట్టు మిషన్లు అందించడం ఎంతో సంతోషంగా ఉందని.. అంతేకాకుండా కూకట్పల్లి నియోజకవర్గంలో ప్రత్యేకంగా మహిళలకు పార్కులను నిర్మించడం.. వారు ఆర్థికంగా బలపడడానికి తక్కువ వడ్డీ రుణాలు అందించడం ..వృత్తి శిక్షణా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ.. బి ఆర్ ఎస్ నాయకులు రాజేష్ రాయి, తదితరులు పాల్గొన్నారు.

# అధికారులు లేని ప్రజావాణి ఎందుకు. సురేష్ రెడ్డి

కుత్బుల్లాపూర్, 25 ఆగస్టు (క్రాంతి న్యూస్): సుభాష్ నగర్ 130 డివిజన్ ప్రజవాణి లో అన్ని శాఖల అధికారులు లేకపోవడం వల్ల ప్రజలకు ఏమి ఉపయోగం అని మాజీ కార్పొరేటర్ అధికారుల తీరుపై. అగ్రహించారు. ఈ సందర్భంగా సురేష్ రెడ్డి మాట్లాడుతు ప్రభుత్వ ప్రజావాణి కార్యక్రమం అంటే ప్రజల సమస్యలు, ఫిర్యాదులు స్వీకరించి, వాటిని పరిష్కరించడానికి ఏర్పాటు చేసిన ఒక వేదిక, కానీ ప్రజలు తమ సమస్యలను నేరుగా అధికారులకు తెలియజేయజేసినా సమస్యలు పరిష్కారం దిశగా చర్యలు ఎందుకు తీసుకోకవడం లేదని అధికారులను నిలదీశారు. అధికారుల అలసత్వం వల్ల ప్రజావాణి కి విలువ లేకుండా పోతుంది అని అన్నారు ఈ ప్రభుత్వం ప్రజల సమస్యలను గాలికి వదిలేసి కక్షసాధింపులకు దిగుతుందని దుయ్యాభట్టారు. నేను ఒక ప్రజాప్రతినిది గా సూరారం కాలనీలో రాం లీలా మైదానం వద్ద గల చాచా నెహ్రూ పార్కుకబ్జా కాకుండా చూడాలని ఇచ్చిన వినతిపత్రం పై ఇప్పటి వరకు స్పందన లేదని విమర్శించారు. ఇప్పటికైనా స్పందించి పార్కు కబ్జా కాకుండా చూడాలని సూచించారు లేకపోతే తీవ్రపరిణామాలు ఉంటాయి అని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో డివిజన్ ప్రధాన కార్యదర్శి శివాజీ, శివాగౌడ్, విజయ్, నరేందర్ రెడ్డి, విట్టల్ రెడ్డి వివిధ కాలనీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మట్టి వినాయకుల ను పూజిద్దాం పర్యావరణాన్ని పరిరక్షిద్దాం

## హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు

హైదర్ నగర్, 25 ఆగష్టు (క్రాంతి న్యూస్): హెూప్ ఫౌండేషన్ ఆద్వర్యంలో మట్టి వినాయక ప్రతిమల పంపీణీ అభినందనియం అన్నారు కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు.




వినాయకచవితి పర్వదినం ను పురస్కరించుకుని జిహెచ్ఎంసి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మట్టి వినాయకుల ప్రతిమలను ఉచితంగా పంపిణీ కార్యక్రమంను సమత నగర్ కాలనీ లోని కార్పొరేటర్ కార్యాలయంలో ప్రారంభించి, ప్రజలకు పంపిణీ చేశారు హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు . ఈ కార్యక్రమంలో డివిజన్ లోని వివిధ కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

# మంత్రి వివేక్‌తో కలిసి టిఎంటిడిఎ ఆర్టిస్ట్‌లను అభినందించిన సిఎం రెడ్డి

రహమత్ నగర్, 25 ఆగష్టు (క్రాంతి న్యూస్): తెలంగాణ మూవీ టీవీ, డిజిటల్ ఆర్టిస్ట్ యూనియన్ వారు రవీంద్ర భారతి ఆడిటోరియంలో నిర్వహించిన పుష్కర మహెూత్సవంకార్యక్రమం లో ముఖ్య అతిథిగా కార్మిక శాఖ మంత్రి వివేక వెంకటస్వామితో కలిసి పాల్గొని యూనియన్ సభ్యులకు శు భాకాంక్షలు తెలియజేసిన రహమత్ నగర్ కార్పొరేటర్ రెడ్డి.




# విద్యార్థులకు సులభతర బోధన విధానం



ఇనుగుర్తి, 25 ఆగష్టు (క్రాంతి న్యూస్): మండల కేంద్రంలోని జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాల నందు టీఎల్ఎం( బోధన అభ్యాస సామాగ్రి) మేల నిర్వహించడం జరిగింది. ఇందులో మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొని (టి ఎల్ ఎం) విద్యార్థులకు తరగతి గదిలో సులభంగా అర్థమయ్యే విధంగా తయారుచేసి, బోధించిన చార్టులను, బోధన అభ్యాస సామాగ్రిని ప్రదర్శించారు. ఇందులో ఉన్నతమైన 10 టిఎల్ఎమ్ లను జిల్లా స్థాయి ప్రదర్శనకు పంపిస్తామని ఎంఈఓ రూపారాణి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ రూపరాణి ఎంపిపిఎస్ హెడ్మాస్టర్ వీరన్న నాయక్, న్యాయ నిర్ణేతలు అమ్మ యాకయ్య, ప్రవీణ్ కుమార్ వివిధ పాఠశాల ఉపాధ్యాయులు రాములు,భాస్కర్, వెంకటేశ్వర చారి, రేవతి, చైతన్య, స్వాతి, రోజా, రాజ సులోచన, వీరన్న, సాయి, సాగర్, రాజు, సిఆర్ పి నాగవాణి, రవి తదితరులు పాల్గొన్నారు.

# "రిచ్ హెూటల్ ప్రారంభించిన కాంగ్రెస్ నేత హన్మంత్ రెడ్డి"



కుత్బుల్లాపూర్, 25 ఆగష్టు (క్రాంతి న్యూస్): 132 డివిజన్ శ్రీ కృష్ణ నగర్ మెయిన్ రోడ్డులో నవీన్ రెడ్డి , భాస్కర్ రెడ్డి నూతనంగా ఏర్పాటు చేసిన రిచ్ హెూటల్ ను ప్రారంభించిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి. అనంతరం హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు నాణ్యతమైన ఆహారాన్ని ఎలాంటి ఇబ్బంది కలగకుండా మంచి రుచికరమైన ఆహారాన్ని అందించాలని అలాగే హెూటల్ ను విజయవంతంగా నడిపించి మంచి లాభాలు పొందాలని కోరుకుంటున్నాను అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జాయింట్ కన్వీనర్ సమీర్ ఖాన్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు గడ్డం రాజేందర్ రెడ్డి, లక్ష్మీ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, సిద్ధనోళ్ళ సంజీవరెడ్డి, సంతోష్ ముదిరాజ్, శివ కుమార్, తులసి రెడ్డి, సంపంగి వెంకటేష్, హెూటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైలం పంచమఠాల్లో లోకకల్యాణం కోసం ప్రత్యేక పూజలు




శ్రీశైలం,25 ఆగష్టు (క్రాంతి న్యూస్): లోకమంగలాన్ని కోరుతూ శ్రీశైలం దేవస్థాన పరిధిలోని పంచమఠాల్లో సోమవారం ప్రత్యేక పూజలు, అభిషేకాలు, పుష్పార్చనలు నిర్వహించబడాయి. ఘంటామఠం, భీమశంకర మఠం, విభూతిమఠం, రుద్రాక్షమఠం, సారంగధర మఠాల్లో సంప్రదాయబద్ధంగా శ్రద్ధతో ఈ కార్యక్రమాలు జరిగాయి.

పూజా కార్యక్రమాలు సంకల్ప పఠనంతో ప్రారంభమయ్యాయి. దేశంలో శాంతి, ఐశ్వర్యం నెలకొనాలని, ప్రకృతి వైపరీత్యాలు జరగకుండా, సమయానికి వర్షాలు కురిసి పంటల పంటలు పండాలని అర్చకులు సంకల్పం చేశారు. అనంతరం వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

తర్వాత అన్ని మఠాల్లో విశేష అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. ఈ మఠాలు శ్రీశైలం ఆధ్యాత్మికతలో ముఖ్యమైన భాగంగా కొనసాగుతున్నాయి. 7వ శతాబ్దానికి చెందిన ఈ మఠాలు గర్భాలయం, అంతరాలయం, ముఖ మండపం వంటి ఆలయ శైలినే కలిగి ఉంటాయి. పలు శతాబ్దాలుగా ఈ మఠాలు క్షేత్ర శాంతిని పరిరక్షించడం, ఆలయ నిర్వహణకు తోడ్పడటం, భక్తులకు ఆధ్యాత్మిక సేవలందించడం వంటి విధుల్లో కీలకపాత్ర పోషిస్తున్నాయి.

కాలగర్భంలో కొన్ని మఠాలు నశించినప్పటికీ, దేవస్థానం పరిధిలోని ప్రధాన మఠాలను పునరుద్ధరించి వాటిలోని దేవతామూర్తులకు నిత్యపూజలు, ధూపదీప నైవేద్యాలతో సేవలందిస్తున్నది.

## చిత్తూరు కలెక్టర్ ఫేస్‌బుక్ అకౌంట్ హ్యాక్ సైబర్ నేరగాళ్లు డబ్బులు అడిగిన ఘటన కలకలం



చిత్తూరు,25 ఆగష్టు (క్రాంతి న్యూస్): చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఫేస్‌బుక్ అకౌంట్ హ్యాకింగ్‌కి గురైన ఘటన కలకలం రేపుతోంది. హ్యాకర్లు కలెక్టర్ ఖాతాను అన్‌ఆథరైజ్‌గా యాక్సెస్ చేసి, ఆయన ఫ్రెండ్స్ లిస్టులో ఉన్నవారికి డబ్బులు పంపించాలని మెసేజ్‌లు పంపించారు.

ఈ విషయం స్నేహితుల ద్వారా తెలుసుకున్న కలెక్టర్ వెంటనే స్పందించి, పోలీసులకు ఫిర్యాదు చేశారు. చిత్తూరు టూటౌన్ పోలీస్ స్టేషన్‌లో అధికారికంగా ఫిర్యాదు అందించగా, పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

## గణేశ్ మండపాలకు ఫ్రీ కరెంట్.. ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం


అమరావతి,25 ఆగష్టు (క్రాంతి న్యూస్): వినాయక చవితి సందర్భంగా ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. గణేశ్ ఉత్సవ మండపాలకు ఫ్రీ కరెంట్ ఇవ్వాలని నిర్ణయించింది. ఈ మేరకు ఏపీ మంత్రి నారా లోకేశ్ ట్విట్టర్ (ఎక్స్) వేదికగా వెల్లడించారు.

వినాయక మండపాలకు ఉచిత కరెంట్ అందజేయాలని ఉత్సవ సమితులు, మండపాల నిర్వాహకులు ఇటీవల మంత్రి నారా లోకేశ్‌ను విజ్ఞప్తి చేశారు. దీనికి సానుకూలంగా స్పందించిన నారా లోకేశ్.. ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, విద్యుత్ వాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్‌తో చర్చించారు ఈ సందర్భంగా ఉచిత విద్యుత్ ఇ చ్చేందుకు వారు అంగీకరించారు. ఈ మేరకు ఉచిత విద్యుత్‌కు సంబంధించి ఉత్తర్వులు విడుదల చేయనున్నట్లు నారా లోకేశ్ తెలిపారు.

గణేశ్ మండపాలకే కాకుండా రాబోయే దసరా శరన్నవరాత్రి ఉత్సవాలకు దుర్గామాత పందిళ్లకు కూడా ఉచిత విద్యుత్ అందజేస్తామని నారా లోకేశ్ తెలిపారు. వినాయక చవితి, దసరా ఉత్సవాలకు సంబంధించి మండపాలకు ఉచిత విద్యుత్ అందజేసేందుకు రూ.25 కోట్లను కూటమి ప్రభుత్వం వెచ్చించనుందని పేర్కొన్నారు. ఇదిలాఉంటే తెలంగాణలో కూడా గణేశ్ మండపాలకు ఉచిత విద్యుత్ అందజేయాలని నిర్ణయించారు.



# ర్యాపిడో డ్రైవర్లుగా మహిళలకు అవకాశం ఇది గౌరవప్రదమైన మార్గం: మంత్రి నారా లోకేశ్





అమరావతి,25 ఆగష్టు (క్రాంతి న్యూస్): “స్త్రీ శక్తి” పథకం ద్వారా ఉచిత బస్సు ప్రయాణం విస్తృత ప్రజాదరణ పొందిందని, ఇది ప్రభుత్వ విజయానికి నిదర్శనమని రాష్ట్ర ఐటి, పౌరసరఫరాల శాఖ మంత్రి నారా లోకేశ్ తెలిపారు. మహిళా సాధికారత దిశగా మరో ముందడుగుగా, ర్యాపిడో సంస్థ భాగస్వామ్యంతో వెయ్యి మందికి పైగా మహిళలకు డ్రైవర్లుగా ఉపాధి కల్పించడం గర్వకారణమని మంత్రి పేర్కొన్నారు. ఈవీ వాహనాల కొనుగోలుకు ప్రభుత్వం ప్రత్యేక రాయితీలు అందిస్తున్నదని చెప్పారు.

“రవాణా అంటే కేవలం ప్రయాణం కాదు, అది అవకాశాలు కలిగించే మార్గం, గౌరవాన్ని అందించే వేదిక కూడా” అని లోకేశ్ వ్యాఖ్యానించారు. మహిళలు ఈ రంగంలో తమ ప్రతిభను చాటుకుంటుండటం స్ఫూర్తిదాయకమని అభిప్రాయపడ్డారు. మహిళా ర్యాపిడో డ్రైవర్లపై ఓ ప్రోత్సాహకర వీడియోను మంత్రి తన అధికారిక ఎక్స్ (పూర్వం ట్విట్టర్) ఖాతాలో పోస్టు చేశారు.

## కోనసీమ అభివృద్ధికి ఎన్డీఏ ప్రణాళికలు: ఏపీ బీజేపీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్




అమలాపురం,25 ఆగష్టు (క్రాంతి న్యూస్): కేరళ మాదిరిగానే కోనసీమ ప్రాంతాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడానికి కేంద్ర ఎన్డీఏ ప్రభుత్వం సమగ్ర ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ బీజేపీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ పేర్కొన్నారు. సారథ్య యాత్రలో భాగంగా సోమవారం అమలాపురం లోని పలు కార్యక్రమాల్లో పాల్గొన్న ఆయన, కొబ్బరి, తాటి చెట్లలో పనిచేసే కార్మికుల కోసం ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వం ప్రత్యేక బీమా సౌకర్యాలను అమలు చేస్తున్నట్లు వివరించారు. ఇందులో కేంద్రం 75% మరియు రాష్ట్ర ప్రభుత్వం 25% ప్రీమియం చెల్లిస్తుందని, దీని ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న కార్మికులకు పెద్ద సాయం జరుగుతుందని తెలిపారు.

అమలాపురంలోని కాపు కల్యాణ మండపంలో జరిగిన బీజేపీ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాధవ్, కేంద్రం చేపట్టిన జలజీవన్ పెన్షన్, కల్యాణ యోజనలు తదితర సంక్షేమ పథకాలను క్షుణ్ణంగా వివరించారు. ఈ నెల 30న విజయవాడలో డీనోటిఫైడ్ ట్రైబ్‌పై బహిరంగ సభ జరగనున్నట్లు, సంచార జాతులు కాకుండా సదాచార వారసుల అభివృద్ధికి ప్రధాని మోదీ మూడుగురు సభ్యులతో కేంద్ర కమిటీ ఏర్పాటు చేశారని తెలిపారు. పార్టీ కార్యకర్తలను బీజేపీ అధిష్ఠానం గుర్తించి ప్రాధాన్యం ఇవ్వడంతో రాష్ట్ర వ్యాప్తంగా ప్రజల సంక్షేమానికి పార్టీ కృషి కొనసాగుతోందని ఆయన చెప్పారు.

మాజీ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్సీ సోము వీర్రాజు మాట్లాడుతూ, పేదల అభివృద్ధి కోసం ప్రధాని మోదీ కంకణబద్ధులా పనిచేస్తున్నారని, మారుమూల ప్రాంతాల అభివృద్ధికి తమ పార్టీ నేతలు మరింత కృషి చేయాల్సిన బాధ్యత ఉందని పేర్కొన్నారు. జిల్లా బీజేపీ అధ్యక్షుడు అడబాల సత్యనారాయణ నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు మానేపల్లి అయ్యాజీవేమా, ఓబీసీ రాష్ట్ర అధ్యక్షుడు గోపి శ్రీనివాస్, యువమోర్చా రాష్ట్ర నాయకుడు సునీల్ రెడ్డి, ఇతర పార్టీ నాయకులు పాల్గొన్నారు.

నగరంలో సారథ్య యాత్ర

అమలాపురం గడియారస్తంభం సెంటర్‌లో బీజేపీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ గౌరవ స్వాగతం పొందారు. అనంతరం భారీ ర్యాలీగా ప్రారంభమైన సారథ్య యాత్ర గడియారస్తంభం నుంచి ముమ్మిడివరం గేట్, వాసవి కల్యాణ మండపం, కాపునాడు కల్యాణ మండపం మార్గంలో సాగింది. ర్యాలీలో ఎమ్మెల్సీ సోము వీర్రాజు, జిల్లా అధ్యక్షుడు అడబాల సత్యనారాయణ, మాజీ అధ్యక్షుడు యాళ్ల దొరబాబు, నల్లా పవన్ కుమార్ సహా పలువురు నాయకులు పాల్గొన్నారు.

చాయ్ పే చర్చలో మాధవ్

అమలాపురంలోని ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద జరిగిన చాయ్ పే చర్చ కార్యక్రమంలో మాధవ్ మాట్లాడుతూ, కోనసీమను అన్నివిధాలా అభివృద్ధి చేయాలని, ముఖ్యంగా దివంగత లోక్‌సభ స్పీకర్ జీఎంసీ బాలయోగి కలిగిన ఆశయాలనుసరించి రైల్వే లైన్ల అభివృద్ధిపై కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్టు చెప్పారు.

పర్యాటకాభివృద్ధికి గోదావరి నదులు, సముద్రతీర ప్రాంతాల్లో కొంకన్ రైల్వే తరహా ప్రాజెక్టులను అభివృద్ధి చేయాలని, టెంపుల్ టూరిజంను ప్రోత్సహించాలని, దర్శనీయ స్థానాలను సర్క్యూట్ రూపంలో ఏర్పాటు చేయాలనని ఆయన అభిప్రాయపడ్డారు.

ప్రస్తుతం రాష్ట్రంలో ఉచిత బస్సు సేవల వల్ల ఆటో కార్మికులకు ఇబ్బంది కలుగుతున్నట్లు కూడా ఆయన గుర్తు చేశారు. దీనిపై కూటమి ప్రభుత్వం కృషిచేస్తుందని, ఆటో కార్మికులను ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యాళ్ల దొరబాబు, నల్లా పవన్ కుమార్, మానేపల్లి అయ్యాజీవేమా, అడబాల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణరాజుకు సుప్రీంకోర్టులో ఊరట




అమరావతి,25 ఆగష్టు (క్రాంతి న్యూస్): ఏపీ డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణరాజుకు సుప్రీంకోర్టులో ఊరట లభించింది. ఎంపీగా ఉన్న సమయంలో హైదరాబాద్‌లో ఆయనపై దాఖలైన కేసును కొట్టివేసింది.ఏపీ ఇంటెలిజెన్స్ కానిస్టేబుల్ బాషాపై దాడి చేశారని రఘురామ కృష్ణరాజుతో పాటు ఆయన కుమారుడు భరత్, కార్యాలయ సిబ్బందిపై గతంలో ఎఫ్ఐఆర్ దాఖలైంది. అయితే ఈ కేసును కొనసాగించాలని అనుకోవడం లేదంటూ కానిస్టేబుల్ బాషా ఇటీవల సుప్రీంకోర్టులో అఫిడవిట్ దాఖలు చేశారు. ఆ అఫిడవిట్‌ను పరిగణనలోకి తీసుకున్న జస్టిస్ జేకే మహేశ్వరి ధర్మాసనం.. రఘురామపై నమోదైన ఎఫ్ఐఆర్‌ను కొట్టివేస్తూ తీర్పు వెలువరించింది.

## ఏపీ వైద్యారోగ్యశాఖలో ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్



అమరావతి,25 ఆగష్టు (క్రాంతి న్యూస్): వైద్యారోగ్యశాఖలో ఉద్యోగాల భర్తీకి ఏపీ ప్రభుత్వం చర్యలు చేపట్టింది. 185 వైద్యుల నియామకానికి నోటిఫికేషన్ జారీ చేసింది. పట్టణ ఆరోగ్య కేంద్రాలు, ఆయుష్మాన్ కేంద్రాల్లో ఒప్పంద ప్రాతిపదికన ఉద్యోగాలను భర్తీ చేయనుంది. ఎంబీబీఎస్ అర్హతతో 155 మంది వైద్యుల పోస్టులు, స్పెషలిస్టు వైద్యుల పోస్టులు – 30, టెలిమెడిసిన్ హబ్ – 13, గైనకాలజిస్టులు – 3, చిన్న పిల్లల వైద్యులు – 14 పోస్టుల భర్తీకి ఈ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఆగస్టు 25 నుంచి సెప్టెంబర్ 10 వరకు అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించింది. https://apmsrb.ap.gov.in వెబ్‌సైట్‌లో పూర్తి వివరాలు చూడొచ్చు.

# పర్యావరణాన్ని కాపాడుకుందాం మట్టి గణపతిని పూజిద్దాం

కేసముద్రం, 25 ఆగష్టు (క్రాంతి న్యూస్): కేసముద్రం మున్సిపాలిటీ కేసముద్రం విలేజ్ లో బస్టాండ్ సెంటర్ పర్యావరణాన్ని కాపాడుకుందాం మట్టి గణపతిని పూజిద్దాం అనే సంకల్పంతో శ్రీ మట్టి గణపతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో సభ్యుడు అయిన ఉట్కూరి రాజు 1990 సం"లో మట్టి గణపతిని తాను స్వయంగా తయారు చేయడం మొదలుపెట్టాడు 2025 సంవత్సరం నాటికి 35 సంవత్సరాలు కావస్తున్నదని. అని చెప్పుకొచ్చారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మట్టి గణపతిని తయారు చేయడం నాకు ఎంతో సంతోషంగా ఉంది ప్రతి ఏడాది ఉత్సవ కమిటీలో పాల్గొన్నవారు మట్టి గణపతిని ఆశీస్సులతో దాదాపు సగం మంది పైన రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం ఉద్యోగాలను సాధించారు అంతేకాకుండా సంతానంలో అయిన వ్యాపార రంగంలో అయిన ప్రతి ఒక్క సంస్థలో రాణిస్తున్నారని ఈ సందర్భంగా సంతోషం వ్యక్తం చేస్తున్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న సభ్యులు ఉట్కూరి రాజు ఉట్కూరి రవిశంకర్ ఉట్కూరు యాదగిరి కీర్తి సుధాకర్ సుంకరబోయిన నవీన్ సుంకర బోయిన ప్రవీణ్ కదిర శ్రీధర్ కత్తెరసాల వెంకన్న పబ్బాతి దామోదర్ ఉట్కూరి స్నేహన్స్ తదితరులు ఉన్నారు.

## తొర్రూరులో అయ్యంగార్ బేకరీ దారుణం

**▶▶ కాలం చెల్లిన బూజు కేకులు విక్రయం**

**▶▶ నలుగురికి అస్వస్థత**



తొర్రూరు, 25 ఆగష్టు (క్రాంతి న్యూస్): మహబూబాబాద్ జిల్లా తొర్రూరు పట్టణ కేంద్రంలోని బెంగళూరు అయ్యంగార్ బేకరీలో కాలం చెల్లిపోయిన బూజు పట్టిన కేకులను విక్రయించి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడిన సంఘటన కలకలం రేపింది.



బేకరీలో కొనుగోలు చేసిన కేకులు తినడంతో నలుగురు వ్యక్తులు వాంతులు, విరేచనాలతో తీవ్ర అస్వస్థతకు గురయ్యారు.బేకరీలో పదార్థాల తయారీ, వాడే ముడి సరుకు, సిబ్బంది శుభ్రత వంటి కనీస జాగ్రత్తలు పాటించకపోవడమే ఈ ఘటనకు కారణమని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇలాంటి నిర్లక్ష్యం వలన ప్రజలు ఎప్పుడైనా వ్యాధుల బారిన పడే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఈ ఘటనపై పట్టణ ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ ప్రజల ఆరోగ్యాన్ని తాకట్టు పెట్టి లాభాల కోసం నాసిరకమైన పదార్థాలు అమ్మే బేకరీ నిర్వాహకులపై అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలి అని డిమాండ్ చేస్తున్నారు. ఫుడ్ సేఫ్టీ విభాగం వెంటనే బేకరీలో తనిఖీలు చేసి కాలం చెల్లిన పదార్థాలను తొలగించేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## వైద్య శిబిరం

**పర్సనల్ ఆరోగ్యమే ముఖ్యం వైద్యాధికారి డాక్టర్ కవిత!**



నరసింహులపేట 25 ఆగస్టు (క్రాంతి న్యూస్): మండలంలోని కేజీబీవీ హాస్టల్లో ఉచిత వైద్య ఆరోగ్య శిబిరంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం దంతాలపల్లి వైద్యాధికారి డాక్టర్ కవిత ఆశ్రమ పాఠశాలను విసిట్ చేసి బాలికలకు పర్సనల్ హైజిన్ గురించి, సీజనల్గా వచ్చే వ్యాధుల బారిన పడకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి, పిల్లలకు అర్థమయ్యేలా తెలియపరిచినారు. వెంటనే హాస్టల్లో పెట్టే భోజనము గురించి పిల్లలను అడిగి తెలుసుకొని, ఆశ్రమ పాఠశాల స్పెషల్ ఆఫీసర్ గారికి సీజనల్గా భోజన సౌకర్యాలను ఆరోగ్యంగా అందించే పద్ధతుల గురించి తెలియపరచినారు. ఆరోగ్య శిబిరంలో 105 మంది బాలికలకు వైద్య పరీక్షలు చేసి మందులు అందించడం జరిగినది.. ఈ వైద్య శిబిరంలో ఆశ్రమ పాఠశాల ప్రిన్సిపాల్ , హెల్త్ సూపర్వైజర్ మంగమ్మ ,సుజాత ఎంఎల్ఎచ్పి అన్వేష్ సిస్టర్ సునీత ప్రసన్నకుమారి ఆశ సరస్వతి తో పాటు తదితరులు పాల్గొనడం జరిగినది

## మట్టి విగ్రహాలు వాడండి పర్యావరణాన్ని కాపాడండి



కేసముద్రం, 25 ఆగష్టు (క్రాంతి న్యూస్): రాబోయే వినాయక చవితి సందర్భంగా ప్రజలు మట్టితో తయారు చేసిన వినాయక విగ్రహాలను మాత్రమే ఉపయోగించాలని జనవిజ్ఞాన వేదిక కేసముద్రం మండల అధ్యక్షులు చిర్ర యాకాంతం గౌడ్ ప్రధాన కార్యదర్శి బండారు నరేందర్ గౌడ్ పిలుపునిచ్చారు. వారు విడుదల చేసిన ప్రకటనలో మాట్లాడుతూ "ప్రతి సంవత్సరం వినాయక చవితి అనంతరం ప్లాస్టర్ ఆఫ్ పారిస్ పీ ఓ పీ విగ్రహాలను నదులు చెరువులు కాలువల్లో నిమజ్జనం చేయడం వలన నీటి కాలుష్యం తీవ్రంగా పెరుగుతోంది ఆ విగ్రహాల్లో వాడే కెమికల్ రంగులు నీటిని కలుషితం చేసి చేపలు మరియు జలచరాల ప్రాణాలకు ప్రమాదం కలిగిస్తున్నాయి. చివరికి ఇది మనిషి ఆరోగ్యానికే హానికరమవుతోంది" అని ఆందోళన వ్యక్తం చేశారు. ఇదే సమయంలో మట్టితో తయారు చేసిన విగ్రహాల ప్రాముఖ్యతను వివరించారు. మట్టి విగ్రహాలు నీటిలో కరిగిపోవడం వలన పర్యావరణానికి ఎటువంటి నష్టం కలగదని మట్టి తిరిగి నేలలో కలిసిపోయి భూమి సారాన్ని పెంచుతుందని తెలిపారు గ్రామీణ కళాకారులను ప్రోత్సహించడంలో కూడా ఇది ఉపయోగకరమని స్థానిక కూలీలకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో మట్టి విగ్రహాల వాడకం సహకరిస్తుందని అన్నారు.ప్రజలందరూ పర్యావరణ హిత దృక్పథంతో ముందుకు వచ్చి మట్టి విగ్రహాలను మాత్రమే వినియోగించాలనీ శుభ్రమైన వాతావరణాన్ని భవిష్యత్తు తరాలకు అందించడంలో భాగస్వాములు కావాలని జనవిజ్ఞాన వేదిక నాయకులు పిలుపునిచ్చారు.

## విద్యారంగాన్ని గాలికి వదిలేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం

**-ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు బొచ్చు కళ్యాణ్**




హనుమకొండ, 25 ఆగష్టు (క్రాంతి న్యూస్): హనుమకొండ జిల్లా పరకాల పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎస్ఎఫ్ఐ నాయకులు నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు బొచ్చు కళ్యాణ్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో కళాశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని అలాగే పెండింగ్లో ఉన్న 8000 కోట్ల పైచిలుకు స్కాలర్షిప్ ఫీజు రీయింబర్మెంట్ వెంటనే విడుదల చేయాలని విద్యార్థులకు కళాశాలలో మౌలిక సదుపాయాలు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని అలాగే ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయాలని పరకాల పట్టణంలో ఎస్ ఎమ్ హెచ్ హాస్టల్ కు సొంత భవనాలు నిర్మించి గ్రామాల నుండి వచ్చి చదువుకునే విద్యార్థులకు సరైన సమయానికి బస్సు ప్రయాణాలు ఏర్పాటు చేయాలని విద్యార్థుల పట్ల చిన్నచూపు చూస్తున్న రాష్ట్ర వైఖరి మార్చుకొని విద్యార్థులను అన్ని విధాల ఆదుకొని వారి సమస్యలను తీర్చాలని డిమాండ్ చేశారు.లేదంటే రాష్ట్రవ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఉద్యమాలు నిర్వహిస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు మడికొండ ప్రశాంత్,ఎస్ఎఫ్ఐ పట్టణ అధ్యక్షులు బొచ్చు ఈశ్వర్, ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు బొజ్జ హేమంత్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## 39 మందికి హెడ్ కానిస్టేబుళ్లుగా పదోన్నతి

**అభినందించిన పోలీస్ కమిషనర్ సునీల్ దత్**

ఖమ్మం, 25 ఆగష్టు (క్రాంతి న్యూస్): పదోన్నతులు మరింత బాధ్యతను పెంచుతుందని, పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. వివిధ పోలీస్ స్టేషన్లలో బాధ్యతలు నిర్వహించి, నిరంతరంగా సేవలందించి హెడ్ కానిస్టేబుల్ గా ఉద్యోగన్నతి పొందిన కానిస్టేబుళ్లను, పోలీస్ కమిషనర్ కార్యాలయంలో సోమవారం పోలీస్ కమిషనర్ పదోన్నతి చిహ్నాన్ని అలంకరించి, అభినందనలు తెలియజేసారు. ఖమ్మం జిల్లాలో విధులు నిర్వర్తిస్తున్న 39 మంది పోలీసు కానిస్టేబుళ్లకు హెడ్ కానిస్టేబుళ్లుగా పదోన్నతి కలిపిస్తూ, 22 మంది మహబూబాబాద్ జిల్లా,13 మంది భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు ఒకరు ఖమ్మం జిల్లాకు, ముగ్గురు ఇతర విభాగలకు కేటాయించి బదిలీ చేశారు.




## ప్రజా సమస్యలపై పోరుబాట



హనుమకొండ, 25 ఆగష్టు (క్రాంతి న్యూస్): హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ పాలనలో ప్రజలు, రైతులు ఎదుర్కొంటున్న? సమస్యలను పరిష్కరించాలని కోరుతూ బిజేపి రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు మండల అధ్యక్షుడు బైరపాక కుమార్ ఆధ్వర్యంలో ధర్మసాగర్ తహసీల్దార్ కు వినతిపత్రం సమర్పించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ మంత్రివర్యులు బిజేపి రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ విజయరామారావు మాట్లాడుతూ గత ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చాక ఆ హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తుందని అన్నారు.ఎన్నికల హామీలలో భాగంగా రైతులకు సన్న వడ్లకు బోనస్ డబ్బులు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.అలాగే రైతులకు సరైన సమయంలో యూరియా కొరత లేకుండా సరఫరా చేసి రైతులను ఆదుకోవాలని కోరారు. మహాలక్ష్మి పథకం కింద మహిళల ఖాతాల్లో వెంటనే 2500 రూపాయలు జమ చేయాలని అన్నారు. ఎన్నికల సమయంలో వృద్ధులకు 4000 రూపాయలు వికలాంగులకు 6000 పెన్షన్ హమిని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.కళ్యాణ లక్ష్మి షాదిముబారక్ పథకం కింద డబ్బులతో పాటు తులం బంగారం ఇచ్చి పేదింటి ఆడ బిడ్డల తల్లిదండ్రులకు అండగా నిలవాలని కోరారు.ఈ సందర్భంగా మండల తహశీల్దార్ మాట్లాడుతూ ఈ విషయాన్ని ఉన్నత అధికారులకు తెలియజేయడం జరుగుతుంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు నాగవెల్లి యుగంధర్, పెరుమాండ్ల అమరెందర్ రెడ్డి,గాజుల సంపత్,దుస్స రాములు,పెసరు వెంకటేష్ , మండల ప్రధాన కార్యదర్శులు బచ్చు శివ ప్రసాద్ రెడ్డి,సాయం సందీప్,నాయకులు అనిరుధ్ కౌండిన్య,సాంబరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్నేషనల్ కరాటే పోటీలలో ఫాతిమా విద్యార్థుల జయభేరి

హనుమకొండ, 25 ఆగష్టు (క్రాంతి న్యూస్): హైదరాబాదులోని కోట్ల విజయభాస్కర్ రెడ్డి స్టేడియం యూసఫ్ గూడా లో నిర్వహించిన ఇంటర్నేషనల్ ఓపెన్ టు ఆల్ స్టైల్ మార్షల్ ఆర్ట్స్ పోటీలలో హనుమకొండ జిల్లా కాజీపేటలోని ఫాతిమా గర్ల్స్ హై స్కూల్ కిజామి స్పోర్ట్స్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీకి చెందిన విద్యార్థినిలు17 బంగారు పతకాలు వెండి పతకాలతో పాటు ఓవరాల్ ఛాంపియన్షిప్ సాధించారు. మెడల్స్ సాధించిన విద్యార్థినులను ఫాతిమా గర్ల్స్ హై స్కూల్ కరస్పాండెంట్ ప్రిన్సిపాల్ సిస్టర్ అరుణ ఉపాధ్యాయ బృందం కిజామీ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఫౌండర్ మాస్టర్ జి.ధనరాజ్ ఇన్స్ట్రక్టర్ విజయ్ అభినందించారు.



## మేయర్ పునుకొల్లు నీరజ ప్రారంభించిన రాజు గారి విందు రెస్టారెంట్



ఖమ్మం, 25 ఆగష్టు (క్రాంతి న్యూస్): బోనకల్ క్రాస్ రోడ్ లో రాజు విందు ఫ్యామిలి రెస్టారెంట్ ను26వ డివిజన్ కార్పొరేటర్ , మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ పునుకొల్లు నీరజ ప్రారంభించారు . విశిష్ట అతిథులు 39వ డివిజన్ స్థానిక కోర్పొరేటర్ మదూరి ప్రసాద్, ఒకటవ పట్టణం సీ.ఐ తాటిపాముల కరుణాకర్ లు మాట్లాడుతూ, కస్టమర్లకు నాణ్యమైన క్వాలిటీ బిర్యాని అందించి వారి మనలను పొందాలని సూచించారు . అనంతరం రెస్టారెంట్ యజమాని నాగరాజు మాట్లాడుతూ, నగరం లో ప్రస్తుతం ఉన్న పోటీ మార్కెట్ నందు రుచికరమైన వెజ్ అండ్ నాన్వెజ్ బిర్యానీ మరియు నాన్ వెజ్ స్టార్టర్స్ పట్టణ పుర ప్రజలకు క్వాలిటీ తో అందరికి సరసమైన రేట్లతో అందుబాటులోకి తీసుకొచ్చాము, కావున సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు మదూరి సైదారావు, పాలకుర్తి నాగేశ్వరరావు బొమ్మిశెట్టి రమేష్ , జీవీవీఎల్ నరసింహారావు, తిరుమలశెట్టి జయప్రకాష్, బిజెపి ఒకటవ టౌన్ అధ్యక్షులు గడిల నరేష్, ప్రధాన కార్యదర్శి పాలేపు రాము, బండ్ల రిగాన్, ఊరుకొండ ఖాదర్ లు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేసారు .

# మీలో ఈ సంకేతాలు కనిపిస్తే బీ అలర్ట్..!

## శరీరానికి విశ్రాంతి అవసరమని అర్థం



హెల్త్ న్యూస్, 25 ఆగష్టు (క్రాంతి న్యూస్): మనుషులన్నాక ఎప్పుడూ ఒకేలా ఉండరు. వాతావరణాన్ని బట్టి, పనిని బట్టి, ఆలోచనలను బట్టి, అవసరాన్ని బట్టి, అనారోగ్యాలను బట్టి మానసిక, శారీరక లక్షణాలు మారుతుంటాయి. కొన్నిసార్లు ఉల్లాసంగా, ఉత్సాహంగా కనిపిస్తే.. మరికొన్ని సార్లు నీరసంగా, నిరాశగా కనిపిస్తుంటారు. కొన్నిసార్లు అలుపెరుగని వ్యక్తిలా శ్రమిస్తూ ఉంటే.. మరికొన్నిసార్లు అలసటకు గురై ఇబ్బందులు పడుతుంటారు. అలాంటప్పుడు మీ మనసు ఏదో కోరుకుంటుంది. మీ శరీరం ఏదో ఒక సంకేతాన్ని కనబరుస్తుందని మానసిక వైద్య నిపుణులు అంటున్నారు. ముఖ్యంగా శరీరం విశ్రాంతి కోరుకున్నప్పుడు కనబడే శారీరక లక్షణాలేమిటో ఇప్పుడు తెలుసుకుందాం.

బ్రీతింగ్ ప్రాబ్లమ్స్

సాధారణంకంటే ఎక్కువగా టెన్షన్‌కు గురైనప్పుడు లేదా పని ఒత్తిడి పెరిగినప్పుడు అది పరోక్షంగా లంగ్స్‌పై కూడా ప్రభావం చూపుతుంని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ఈ సందర్భంలో మీ శరీరంలో కొన్ని మార్పులు కనిపించవచ్చు. ముఖ్యంగా శ్వాస అందకపోవడం, రెస్పిరేషన్‌రేట్‌లో అనుకోకుండా హెచ్చు తగ్గులు సంభవించడం కూడా కొందరిలో కనిపిస్తాయి. ఇది దీర్ఘకాలికంగా కొనసాగితే ఆస్తమాకు దారితీస్తుంది. కాబట్టి మీ శరీరంలో శ్వాస పరమైన ఇబ్బందులు వంటి లక్షణాలు కనిపిస్తే పని నుంచి విశ్రాంతి, అలాగే హెల్త్ పరమైన జాగ్రత్తలు అవసరమని అర్థం చేసుకోవాలంటున్నారు నిపుణులు.

ఆహారపు అలవాట్లలో మార్పులు

ఏమవుతుంది లే అని కొందరు అలసటలోనూ వర్క్ చేస్తుంటారు. కానీ ఇది ప్రమాదకరం అంటున్నారు నిపుణులు. ఎందుకంటే రెస్ట్ లెస్‌గా ఉండటం వల్ల మానసిక ఒత్తిడి పెరుగుతుంది. ఇది ఆకలిపై ప్రభావం చూపుతుంది. దీంతో సమయం మించిపోతున్నా ఆకలి వేయకపోవడం లేదా అతిగా ఆకలి వేయడం, అలాగే తింటున్నప్పుడు చాలా తక్కువగా లేదా అతిగా తినడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. మీరు ఏదో అనారోగ్యం బారిన పడుతున్నట్లు లేదా మీకు దీర్ఘకాలిక విరామం అవసరం ఉందని మీ శరీరం ఇచ్చే సంకేతాలివి అంటున్నారు ఆరోగ్య నిపుణులు. కాబట్టి సంకేతాలను బట్టి తీవ్రమైన అలసటకు గురైతే వర్క్ నుంచి లాంగ్ బ్రేక్ తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.

ప్రతికూల ఆలోచనలు

రోజువారీ పనులు, వివిధ కార్యకలాపాల్లో మీరు అలసిపోవడంవల్ల మానసిక, శారీరక ఒత్తిడికి గురవుతుంటారు. దీంతో ఆందోళన, కుంగుబాటు పెరుగుతాయని, క్రమంగా అవి ప్రతికూల ఆలోచనలను ప్రేరేపిస్తాయని మానసిక ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. కండరాలపై ఒత్తిడి కూడా మెంటల్ హెల్త్‌ను ప్రభావితం చేస్తుంది. దీంతో అధిక ఆందోళన, అధిక రక్తపోటు వంటివి సంభవించవచ్చు. క్రమంగా ప్రతీ విషయంలో ఓవర్ థింకింగ్ చేయడం, ఓవర్‌గా రియాక్ట్ అవడం, ఎదుటి వ్యక్తులు ఏదైనా చిన్నగా మాట్లాడుకుంటే.. తన గురించే అని భ్రమ పడటం, అనుమానించడం వంటివి లక్షణాలు డెవలప్ అవుతాయి. కాబట్టి అతి ఆలోచనలు మీలో కనిపిస్తున్నాయంటే.. మీ శరీరానికి విశ్రాంతి చాలా అవసరం.

ఎనర్జీ లెస్‌గా ఉంటే..

ఎవరైనా సరే.. ఒక పనిని సమర్థవంతంగా పూర్తి చేయాలంటే శారీరకంగా, మానసికంగా ఎనర్జిటిక్‌గా ఉండాలి. అయితే ఉద్యోగం, వ్యాపారం లేదా వివిధ పనులవల్ల మానసిక ఒత్తిడికి గురైన సందర్భాల్లో అందుకు భిన్నమైన సంకేతాలు కనిపిస్తుంటాయి. శరీరం బలహీనంగా లేదా శక్తి హీనంగా ఉన్నట్లు అనిపిస్తుంది. నిద్రలేమి, రక్తంలో చక్కెర స్థాయిలు పడిపోవడం లేదా పెరగడం వంటివి కూడా జరగవచ్చు. మీ శరీరం ఈ సంకేతాలను పంపిందంటే పనిని పక్కన పెట్టి విశ్రాంతి తీసుకోవాల్సిందే!

జీర్ణ క్రియలో మార్పులు

పనిలో లీనమైపోయి సమయానికి తినకపోవడం, అలాగే వర్క్ బర్డెన్ పెరగడం వంటివి ప్రత్యక్షంగానో, పరోక్షంగానో మీ జీర్ణ వ్యవస్థ పనితీరుపై ప్రతికూల ప్రభావం చూపుతాయని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. దీంతో జీర్ణ సమస్యలు తలెత్తుతాయి. ప్రాబ్లం ఏర్పడ్డాక సమయానికి తిన్నా ఒక్కోసారి మెటబాలిక్ సిస్టం పనితీరు మందగిస్తుంది. అలాగే కడుపులో ఉబ్బరం, స్టమక్ పెయిన్, మలబద్ధకం, వాంతులు విరేచనాలు వంటివి లక్షణాలు కూడా సంభవించవచ్చు. కాబట్టి శరీరం అటువంటి సంకేతాలను కనబరిస్తే మీ శరీరానికి రెస్ట్ అవసరమని గుర్తించాలి. ఆ తర్వాత లక్షణాలను బట్టి అవసరమైతే వైద్య నిపుణులను సంప్రదించినా తగిన సూచనలు ఇస్తారు.

# మంచిది కదా అని విటమిన్ డీ సప్లిమెంట్లు

## అధికంగా వాడుతున్నారా..?

## ఈ ప్రమాదం పొంచి ఉన్నట్లే..



హెల్త్ న్యూస్, 25 ఆగష్టు (క్రాంతి న్యూస్): మనం ఆరోగ్యంగా ఉండాలంటే శరీరానికి తగిన పోషకాలు, ముఖ్యంగా ప్రోటీన్లు, విటమిన్లు సహజ సిద్ధమైన ఆహారం ద్వారా అందాలి. అయినప్పటికీ కొన్నిసార్లు ఈ లోపం ఏర్పడుతూ ఉంటుంది. అలాంటప్పుడు సంభవించే అనారోగ్యాలను నివారించడానికి కొందరు మంచిదే కదా అని తాత్కాలికంగా సప్లిమెంట్లు వాడుతుంటారు. ముఖ్యంగా విటమిన్ డి లోపం సంభవించినప్పుడు ఇలా చేస్తుంటారు. అయితే వీటి అధికం వాడకం కూడా ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపుతుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. అవేమిటో చూద్దాం.

నిజానికి విటమిన్ డి లోపం ఏర్పడితే శరీరంలో ఎముకల బలహీనత, కండరాల నొప్పులు వంటి ప్రాబ్లమ్స్ వస్తాయి. దీంతోపాటు తిమ్మిర్లు, రోగ నిరోధక శక్తి తగ్గడం, డిప్రెషన్, ఆందోళన వంటి మానసిక సమస్యలు సైతం తలెత్తుతాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ఈ పరిస్థితి దీర్ఘకాలంపాటు కొనసాగితే డయాబెటిస్, కొన్ని రకాల క్యాన్సర్లు, గుండె జబ్బులు ప్రమాదం కూడా పెరిగే చాన్స్ ఉంటుంది. కాబట్టి విటమిన్ డి లోపాన్ని భర్తీ చేయడం చాలా ముఖ్యం. అలాగనీ అధిక మొత్తంలో సప్లిమెంట్లు వాడితే మాత్రం డేంజర్లో పడతారని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు.

ముఖ్యంగా విటమిన్ డి సప్లిమెంట్ల అధిక మోతాదువల్ల హైపర్కాల్సెమియా (రక్తంలో కాల్షియం అధికం అవడం) సంభవిస్తుంది. దీని వల్ల వికారం, వాంతులు, మలబద్ధకం, ఆకలి లేకపోవడం, బలహీనత, తీవ్రమైన దాహం, తరచూ మూత్ర విసర్జన వంటి లక్షణాలు కనిపిస్తాయి. అంతేకాకుండా కిడ్నీల్లో రాళ్లు ఏర్పడటం, మానసిక గందరగోళం, గుండె సంబంధిత ఇబ్బందులు సైతం సంభవించే అవకాశం ఉందంటున్నారు ఆరోగ్య నిపుణులు. అందుకే అనవసరంగా విటమిన్ డి సప్లిమెంట్లు వాడకూడదు. ఒకవేళ వాడాల్సి వస్తే డాక్టర్ల సలహా మేరకు మాత్రమే వాడాలి. వీలైనంత వరకు చేపలు, గుడ్లు, పాలు వంటి ఆహారాల ద్వారా, ఉదయం పూట సూర్యరశ్మికి గురికావడం వంటి సహజమైన పద్ధతుల ద్వారా మాత్రమే విటమిన్ డి లోపాన్ని భర్తీ చేసుకోవడం ఆరోగ్యానికి మంచిదని నిపుణులు సూచిస్తున్నారు.

# లిప్‌స్టిక్ ఎక్కువగా వాడితే కిడ్నీలు దెబ్బతినొచ్చు..!

## ఇంకా ఆ సమస్యలు కూడా..



హెల్త్ న్యూస్, 25 ఆగష్టు (క్రాంతి న్యూస్): అనేకమంది మహిళలు వినియోగించే ఆధునిక సౌందర్య ఉత్పత్తుల్లో లిప్‌స్టిక్ ఒకటి. కొందరు ప్రత్యేక ఈవెంట్లు, ఫంక్షన్లు, బయటకు వెళ్లాల్సిన సందర్భాల్లో మాత్రమే యూజ్ చేస్తుంటారు. మరికొందరు రోజువారీ అలంకరణలో భాగంగానూ లిప్‌స్టిక్ వాడుతుంటారు. కానీ ఇలా రోజూ వాడటం ప్రమాదకరమని, మహిళల్లో కిడ్నీ సమస్యలు, స్కిన్ ఇన్ఫెక్షన్లు సహా పలు అనారోగ్యాలకు అది కారణం అవుతుందని అధ్యయనాలు చెబుతున్నాయి. ఆ వివరాలేంటో ఇప్పుడు చూద్దాం.

హెలియాన్ జర్నల్- 2024, స్టడీ ప్రకారం.. ఘనాలో విక్రయించబడే 12 లిప్‌స్టిక్ నమూనాలను X-రే ఫ్లోరసెన్స్ విశ్లేషణ ద్వారా పరిశీలించిన పరిశోధకులు వీటిలో కాడ్మియం స్థాయిలు FDA నిబంధనలు, పరిమితులకు భిన్నంగా 3 మి.గ్రా./కి.గ్రా. పరిమితిని మించాయని కనుగొన్నారు. ఈ స్థితిలో కాడ్మియం శరీరంలో కిడ్నీలను దెబ్బతీస్తుందని, దీర్ఘకాలిక బహిర్గతం ఊపిరితిత్తులు, రొమ్ము క్యాన్సర్‌లకు దారితీస్తుందని పేర్కొన్నారు. 2013లో కాలిఫోర్నియాలో జరిగిన ఎన్విరాన్‌మెంటల్ హెల్త్ పర్‌స్పెక్టివ్ అధ్యయనం కూడా ఇదే విషయాన్ని వెల్లడించింది.

మొత్తానికి అధ్యయనాల ప్రకారం చాలా వరకు లిప్‌స్టిక్ బ్రాండ్లు, అలాగే షేడ్‌లలో కాడ్మియం అనే విషపూరిత పదార్థం మిక్స్ అయి ఉంటుంది. ఇది హార్మోన్ల అసమతుల్యతకు దారితీస్తుంది. తద్వారా నరాల వ్యవస్థపై ప్రతికూల ప్రభావం చూపుతుంది. అంతేకాకుండా కాడ్మియం కిడ్నీలను దెబ్బ తీస్తుందని, రొమ్ము, ఊపిరితిత్తులు, చర్మ క్యాన్సర్లకు కారణం అవుతుందని కూడా పరిశోధకులు అంటున్నారు. అయితే ఒక అధ్యయనం ప్రకారం సగటు వినియోగదారులలో రోజుకు 24 మి.గ్రా. లిప్‌స్టిక్‌ను వాడుతున్నారు. ఇక ఎక్కువగా వాడేవారు 87 మి.గ్రా. యూజ్ చేస్తున్నారు. ఈ పరిస్థితి లిప్‌స్టిక్‌లోని కాడ్మియం శరీరంలోకి ప్రవేశించే అవకాశాన్ని పెంచి, ఆరోగ్యాన్ని దెబ్బతీస్తున్నది. కాబట్టి తరచుగా వాడటం మంచిది కాదని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు.

# బీసీసీఐ మరో సంచలన నిర్ణయం.. డ్రీమ్ 11తో ఒప్పందం రద్దు




స్పోర్ట్స్ న్యూస్, 25 ఆగస్టు (క్రాంతి న్యూస్): భారత క్రికెట్ నియంత్రణ మండలి సంచలన నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు టీమిండియాకు ప్రస్తుతం ప్రధాన స్పాన్సర్‌గా వ్యవహరిస్తున్న డ్రీమ్ 11తో ఒప్పందాన్ని రద్దు చేస్తున్నట్లుగా ప్రకటించింది. మరోవైపు ఆన్‌లైన్ గేమింగ్ బిల్లు భారత పార్లమెంటులో ఆమోదం పొందిన నేపథ్యంలో బీసీసీఐ ఈ నిర్ణయం వచ్చింది. అదేవిధంగా భవిష్యత్తులో కొత్త చట్టాన్ని అనుసరించి గేమింగ్ యాప్స్ సంస్థలతో స్పాన్సర్‌షిప్ ఉండబోదని బీసీసీఐ ప్రతినిధులు స్పష్టం చేశారు. మరోవైపు రియల్ మనీ గేమింగ్ యాప్‌లపై నిషేధం అమల్లోకి రానుండటంతో డ్రీమ్11 ప్రతినిధులు కూడా తమ ఆదాయానికి గట్టి దెబ్బ తగిలిన నేపథ్యంలో టీమిండియాకు ఇక స్పాన్సర్‌గా కొనసాగలేమని బీసీసీఐకి తెలియజేసింది.

# ఆసియా కప్ గెలిచేది టీమిండియానే శ్రీలంక మాజీ క్రికెటర్ జోస్యం



స్పోర్ట్స్ న్యూస్, 25 ఆగస్టు (క్రాంతి న్యూస్): త్వరలో జరగబోయే ఆసియా కప్‌లో టీమిండియానే విజేతగా నిలుస్తుందని శ్రీలంక మాజీ క్రికెటర్ ఫర్వీజ్ మహరూఫ్ జోస్యం చెప్పాడు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఫర్వీజ్ మహరూఫ్ మాట్లాడుతూ.. భారత్ స్పష్టమైన ఫేవరెట్‌గా కనిపిస్తుందన్నాడు. భారత జట్టును చూస్తే ఇది స్పష్టంగా అర్థమవుతుందన్నాడు. 'శ్రీలంక, బంగ్లాదేశ్ డార్క్ హార్సెస్. ఆ జట్లను తక్కువగా చూడొద్దు. టీ20 క్రికెట్‌లో ఏదైనా జరగొచ్చు.'అని తెలిపాడు. అలాగే, భారత ఫాస్ట్ బౌలింగ్ ఎటాక్ కూడా బాగుందన్నాడు. 'ఏ పేస్ ఎటాక్ బాగుందని అని చెప్పడం కష్టం. కానీ, భారత్‌లో బుమ్రాతో మంచి సెటప్ ఉంది. పాకిస్తాన్ కూడా అలాగే ఉంది. శ్రీలంక, బంగ్లాదేశ్ సమంగా ఉన్నాయి.'అని ఫర్వీజ్ మహరూఫ్ చెప్పుకొచ్చాడు.

# కోహ్లీ పరువు తీస్తున్న అభిమాని... ఆ జెర్సీ ధరించి!




స్పోర్ట్స్ న్యూస్, 25 ఆగస్టు (క్రాంతి న్యూస్): విరాట్ కోహ్లీకి ప్రపంచవ్యాప్తంగా ఫ్యాన్ ఫాలోయింగ్ ఉన్న సంగతి తెలిసిందే. టీమిండియాకు ఎన్నో విజయాలు అందించిన క్రికెటర్లలో విరాట్ కోహ్లీ ముందు వరుసలో ఉంటాడు. అతని కెప్టెన్సీలో వరల్డ్ కప్ రాకపోయినా.. కోహ్లీ మాత్రం చాలా స్పెషల్. సచిన్ టెండూల్కర్ లాంటి దిగ్గజ ఆటగాడి తర్వాత కోహ్లీ ఉంటాడు. ఇక దాదాపు 18 సంవత్సరాలుగా రాయల్ చాలెంజర్స్ బెంగళూరు జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తున్నాడు కోహ్లీ. ఆర్ సి బి అంటే కోహ్లీ... కోహ్లీ అంటేనే ఆర్సీబి అన్నట్లుగా ప్రస్తుతం హవా కొనసాగుతోంది. అయితే ఇలాంటి నేపథ్యంలో.. కోహ్లీని అవమానించేలా కొంతమంది ఓ వీడియోను వైరల్ చేస్తున్నారు.

విరాట్ కోహ్లీ బెంగళూరుకు సంబంధించిన జెర్సీని ఓ వ్యక్తి ధరించి... చెత్త ఏరుతున్నాడు. ఈ సంఘటన బెంగళూరులో జరిగినట్లు తెలుస్తోంది. దీంతో ఈ వీడియోను వైరల్ చేసి.. కోహ్లీని నమ్ముకుంటే అభిమానులకు... చెత్త ఏరుకునే పరిస్థితి వస్తుందని కొంతమంది ట్రోలింగ్ చేస్తున్నారు. అయితే ఈ వీడియోని చూసిన కోహ్లీ అభిమానులు మాత్రం.. ట్రోలింగ్ చేసే వారికి కౌంటర్ ఇస్తున్నారు. చెత్త ఏరుకునే వారిలో కూడా కోహ్లీకి అభిమానులు ఉంటారని అంటున్నారు.

# ఆసియా షూటింగ్‌లో హైదరాబాదీ షూటర్ ఇషా సింగ్‌కు రజతం



స్పోర్ట్స్ న్యూస్, 25 ఆగస్టు (క్రాంతి న్యూస్): కజకిస్థాన్‌లో జరుగుతున్న ఏసియన్ షూటింగ్ చాంపియన్‌షిప్‌లో భారత షూటర్లు పతకాల పంట పండిస్తున్నారు. తెలుగమ్మాయి, హైదరాబాద్‌కు చెందిన ఇషా సింగ్ టీమ్ ఈవెంట్‌లో పతకం సాధించింది. 25 మీటర్ల పిస్టల్ టీమ్ విభాగంలో ఇషా, పారిస్ ఒలింపిక్స్ మెడలిస్ట్ మను భాకర్, సిమ్రాన్‌ప్రీత్ కౌర్‌లతో కూడిన భారత జట్టు సిల్వర్ మెడల్ గెలిచింది. భార జట్టు 871 స్కోరుతో రెండో స్థానంలో నిలిచింది. చైనా జట్టు 874 స్కోరుతో స్వర్ణం గెలువగా.. కజకిస్థాన్(868) కాంస్యం సాధించింది.

ఇక, భారత షూటర్ ఐశ్వరీ ప్రతాప్ సింగ్ అదరగొట్టాడు. 50 మీటర్ల రైఫిల్ 3 పొజిషన్స్ వ్యక్తిగత ఈవెంట్‌లో బంగారు పతకం దక్కించుకున్నాడు. ఫైనల్‌లో అతను 462.5 స్కోరుతో అగ్రస్థానంలో నిలిచాడు. అలాగే, టీమ్ ఈవెంట్‌లోనూ రజతం సాధించాడు. ఐశ్వరీ ప్రతాప్ సింగ్ చైన్ సింగ్, అఖిల్ త్రయం 1,747 స్కోరుతో రెండో స్థానంలో నిలిచింది. మహిళల ట్రాప్ ఈవెంట్‌లోనూ భారత్‌కు స్వర్ణం దక్కింది. ఆషిమా అహ్లావత్, నీరు, ప్రీతి రజక్‌లు 125 స్కోరుతో విజేతగా నిలిచారు. మహిళల 25 మీటర్ల పిస్టల్ జూనియర్ విభాగంలో తేజస్విని, కుల్దీప్ ఖత్రి పాయల్, రియా శిరీష్‌లతో కూడిన భారత జట్టు 831 స్కోరుతో మూడో స్థానంలో నిలిచి కాంస్యం నెగ్గింది. దీంతో టోర్నీలో భారత్ పతకాల సంఖ్య 46కు చేరింది. అందులో 26 స్వర్ణాలు, 9 రజతాలు, 11 కాంస్య పతకాలు ఉన్నాయి. మెడల్ టేబుల్‌లో భారత్ టాప్ పొజిషన్‌లో ఉండగా చైనా(23) రెండో స్థానంలో ఉంది

# పాకిస్తాన్ జట్టు ప్రకటన.. ఏడుగురు ప్లేయర్స్‌కు ఇదే మొదటిసారి! కప్ గెలుస్తారా భయ్యా




స్పోర్ట్స్ న్యూస్, 25 ఆగస్టు (క్రాంతి న్యూస్): 2025 మహిళల వన్డే ప్రపంచకప్ సెప్టెంబర్ 30న ప్రారంభం కానుంది. ఈ మెగా టోర్నీ కోసం 15 మంది సభ్యులతో కూడిన జట్టును పాకిస్తాన్ క్రికెట్ బోర్డు (పీసీబీ) సోమవారం ప్రకటించింది. పాక్ జట్టుకు సీనియర్ ప్లేయర్ ఫాతిమా సనా కెప్టెన్‌గా వ్యవహరించనున్నారు. ఐసీసీ టోర్నీల్లో పాకిస్తాన్ జట్టు సారథిగా వ్యవహరించడం సనాకు ఇదే తొలిసారి కావడం విశేషం. సనాకు డిప్యూటీగా మునీబా అలీ ఎంపికయ్యారు. దయానా బేగ్, ఒమైమా సోహైల్ లాంటి సీనియర్ ప్లేయర్లకు చోటు దక్కింది. జట్టులో ఐదుగురు ట్రావెలింగ్ రిజర్వ్‌లు ఉన్నారు.

మహిళల ప్రపంచకప్ కోసం ఇరవై ఏళ్ల ఐమాన్ ఫాతిమాను పీసీబీ ఎంపిక చేసింది. ఆమె వన్డేలకు ఎంపికవడం ఇదే మొదటిసారి. ఐమాన్‌తో పాటు మరో ఆరుగురు క్రీడాకారిణులు తొలిసారిగా వన్డే ప్రపంచకప్ జట్టులో చోటు దక్కించుకున్నారు. నటాలియా పర్వైజ్, రమీన్ షమీమ్, సదాఫ్ షమాస్, సాదియా ఇక్బాల్, షావాల్ జుల్ఫికర్, సయ్యదా అరూబ్ షా మొదటిసారి మెగా టోర్నీ ఆడనున్నారు. ప్రపంచకప్ ఆడడం ఏడుగురు ప్లేయర్స్‌కు ఇదే మొదటిసారి. దాంతో పాక్ జట్టుపై ట్రోలింగ్ మొదలైంది. ఈ జట్టుతో 'కప్ గెలుస్తారా భయ్యా' అంటూ కామెంట్స్ చేస్తున్నారు.

భారత్, శ్రీలంక వేదికలుగా మహిళల వన్డే ప్రపంచకప్ 2025 జరగనుంది. పాకిస్తాన్ తమ అన్ని మ్యాచ్‌లను కొలంబోలోని ఆర్ ప్రేమదాస స్టేడియంలో ఆడనుంది. భారత్ తొలి మ్యాచ్‌లో సెప్టెంబర్ 30న గౌహతిలో శ్రీలంకతో ఆడనుంది. అక్టోబర్ 5న కొలంబోలో భారత్-పాకిస్తాన్ జట్లు తలపడనున్నాయి. ప్రపంచకప్‌కు ముందు దక్షిణాఫ్రికాతో పాకిస్తాన్ మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్ ఆడనుంది. ఈ సిరీస్ సెప్టెంబర్ 16 నుంచి 22 వరకు లాహోర్‌లో జరుగుతుంది. ప్రపంచకప్‌లో ఆడాల్సిన పాకిస్తాన్ ప్లేయర్స్ ఈ సిరీస్‌లో ఆడనున్నారు.

పాకిస్తాన్ జట్టు:

ఫాతిమా సనా (కెప్టెన్), మునీబా అలీ సిద్ధిఖీ (వైస్ కెప్టెన్), అలియా రియాజ్, దయానా బేగ్, ఎమాన్ ఫాతిమా, నష్రా సంధు, నటాలియా పర్వైజ్, ఒమైమా సొహైల్, రమీన్ షమీ, సదాఫ్ షమాస్, సాదియా ఇక్బాల్, షావాల్ జుల్ఫికర్, సిద్రా అమిన్, అరూబ్ షా.

ట్రావెలింగ్ రిజర్వ్‌లు: గుల్ ఫిరోజా, నజిహా అల్వీ, తుబా హాసన్, ఉమ్-ఎ-హాని మరియు వహీదా అక్తర్.

సినిమా న్యూస్
epaper.krtvnews.com

## ‘సన్నీ సంస్కారి కి తులసి కుమారి’ టీజర్ అప్డేట్ ఇచ్చిన వరుణ్ ధావన్



బాలీవుడ్ స్టార్ హీరో వరుణ్ ధావన్, జాన్వీ కపూర్ కాంబినేషన్‌లో రాబోతున్న రొమాంటిక్ ఫ్యామిలీ డ్రామా ‘సన్నీ సంస్కారి కి తులసి కుమారి’. శశాంక్ ఖైతాన్ దర్శకత్వంలో రాబోతున్న ఈ చిత్రాన్ని ధర్మ ప్రొడక్షన్స్ నిర్మిస్తోంది. ఈ మూవీలో మనీష్ పాల్, అక్షయ్ ఒబెరాయ్, సన్యా మల్హోత్రా, రోహిత్ సరాఫ్ కీలక పాత్రలో కనిపించబోతున్నారు. ఇటీవల ఈ సినిమాకు సంబంధించిన షూటింగ్ కూడా పూర్తి అయింది. ఇప్పటికే ఈ చిత్రం నుంచి వచ్చిన అప్డేట్స్ ఆకట్టుకోగా.. అక్టోబర్ 2న ‘సన్నీ సంస్కారికి తులసి కుమారి’ థియేటర్స్‌లోకి రాబోతుంది. ఈ నేపథ్యంలో.. మూవీ మేకర్స్ ప్రమోషన్స్ స్టార్ట్ చేసి వరుస అప్డేట్స్ రిలీజ్ చేస్తున్నారు. తాజాగా, వరుణ్ ధావన్ ఈ సినిమాకు సంబంధించిన మోషన్ పోస్టర్స్ షేర్ చేస్తూ.. టీజర్ ఆగస్టు 28న రాబోతున్నట్లు వెల్లడించాడు. పెళ్లికి మండపం రెడీ చేశాక.. సన్నీ, కుమారి ఎంట్రీతో అక్కడ పరిస్థితి అంతా మారిపోతుంది” అనే క్యాప్షన్ జత చేసి జాన్వీతో క్లోజ్‌గా ఉన్న పోస్టర్‌ను షేర్ చేశాడు. ఇక అది చూసిన సినీ ప్రియులు సూపర్ అని కామెంట్లు చేస్తున్నారు.

## దుల్కర్ సల్మాన్ సినిమా వాయిదా.. కొత్త రిలీజ్ డేట్ ఎప్పుడంటే?



మలయాళ స్టార్ దుల్కర్ సల్మాన్ ప్రధాన పాత్రలో నటిస్తున్న లేటెస్ట్ మూవీ ‘కాంత’ ఒకటి. సెల్వమణి సెల్వరాజ్ దర్శకత్వంలో రాబోతున్న ఈ సినిమాను 1950 మద్రాసులో జరిగిన ఒక ఉత్కంఠభరితమైన నాటకీయ థ్రిల్లర్‌గా తెరకెక్కిస్తున్నారు. టాలీవుడ్ టాప్ ప్రొడక్షన్ హౌస్‌లో ఒకరైన సురేష్ ప్రొడక్షన్స్, వేఫారేర్ ప్రొడక్షన్స్ బ్యానర్స్‌పై రానా దగ్గుబాటి నిర్మిస్తున్నారు.

ఇందులో దుల్కర్ సల్మాన్ సరసన యంగ్ బ్యూటీ భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్‌గా నటిస్తుండగా.. స్టార్ యాక్టర్ సముద్రఖని కీలక పాత్రలో కనిపించనున్నారు. ఈ చిత్రం సెప్టెంబర్ 12న థియేటర్స్‌లోకి వచ్చేందుకు సిద్ధంగా ఉందని ఇప్పటికే చిత్ర బృందం అనౌన్స్ చేసిన విషయం తెలిసిందే. కానీ ఇప్పుడు ఈ మూవీ రిలీజ్ వాయిదా పడినట్లు తెలుస్తుంది. ఇక కొత్త రిలీజ్ డేట్‌పై త్వరలో అధికారికంగా ప్రకటించనున్నారు మేకర్స్. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వార్తలు నెట్టింట వైరల్ అవుతుండగా.. ఫ్యాన్స్ షాక్ అవుతున్నారు.

## ఎట్టకేలకు పెళ్లి చేసుకోబోతున్న ధనుష్-మృణాల్.. ఒక్క పోస్ట్‌తో బిగ్ షాకిచ్చారుగా!



కోలీవుడ్ స్టార్ హీరో ధనుష్, యంగ్ బ్యూటీ మృణాల్ ఠాకూర్ డేటింగ్‌లో ఉన్నట్లు గత కొద్ది కాలంగా పలు వార్తలు వస్తున్న విషయం తెలిసిందే. ఎలాంటి సినిమాలో నటించనప్పటికీ ప్రేమలో పడినట్లు వార్తలు రావడంతో అంతా షాక్ అయ్యారు. ఇక ఈ క్రమంలోనే ధనుష్, మృణాల్ పుట్టినరోజు పార్టీకి హాజరు కావడంతో అంతా డేటింగ్ వార్తలు నమ్మడం మొదలెట్టారు. అంతేకాకుండా ధనుష్ సినిమా ఈవెంట్‌కు సైతం మృణాల్ వెల్లడం ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది. వీరిద్దరు కలిసినప్పుడు మరీ క్లోజ్‌గా కనిపించడంతో డేటింగ్ వార్తలు జోరందుకున్నాయి. గత కొద్ది కాలంగా వీరికి సంబంధించిన ఏదో ఒక న్యూస్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

అయినప్పటికీ వీరిద్దరు స్పందించలేదు. అయినప్పటికీ పుకార్లకు ఆగడం లేదు. వీరు పెట్టే పోస్టులతోనూ చిక్కుల్లో పడుతున్నారు. ఈనేపథ్యంలో.. తాజాగా, ధనుష్ ఇన్‌స్టాగ్రామ్ ద్వారా పెట్టిన ఓ పోస్ట్ సోషల్ మీడియాలో సెన్సేషనల్‌గా మారింది. ఓ బీచ్ వద్ద నిల్చుని ఉన్న బ్లాక్ అండ్ వైట్ ఫొటో షేర్ చేస్తూ “అనుకోని సంఘటనలు అద్భుతాన్ని సృష్టిస్తాయని” అనే క్యాప్షన్ జత చేశాడు. ఈ పోస్ట్‌ను మృణాల్ లైక్ చేయడంతో చర్చనీయాంశంగా మారింది. ఇక అది చూసిన నెటిజన్లు వీరిద్దరు త్వరలో పెళ్లి చేసుకోబోతున్నారని అందుకే ధనుష్ లాంటి అర్థం కాని పోస్ట్ పెట్టాడని అంటున్నారు.

అంతేకాకుండా ఆ ఫొటో మృణాల్ తీసిందని పలు రకాలుగా చర్చించుకుంటున్నారు. కాగా, ధనుష్‌కు ఇప్పటికే పెళ్లైన విషయం తెలిసిందే. సూపర్ స్టార్ రజినీకాంత్ కూతురు ఐశ్వర్యను ప్రేమించి పెళ్లి చేసుకున్నాడు. వీరికి ఇద్దరు కుమారులుగ కూడా ఉన్నారు. కానీ పెళ్లైన కొద్దేళ్లకే మనస్పర్థలు తలెత్తడంతో విడాకులు తీసుకున్నట్లు సమాచారం. దీంతో ఐశ్వర్య రజినీ ఇంట్లో ఉంటుండగా.. ధనుష్ ఒంటరిగా ఉంటున్నాడు. ఇక 42 ఏళ్ల వయసులో ఆయన రెండో పెళ్లి చేసుకోబోతుండటం గమనార్హం.

## ‘ఓజీ’ నటుడితో ప్రేమలో పడిన మెగా బ్యూటీ త్వరలో పెళ్లి కూడా చేసుకోబోతున్నారా?



మలయాళ యంగ్ బ్యూటీ ఐశ్వర్య లక్ష్మి అందరికీ సుపరిచితమే. ఈ అమ్మడు ‘జందుకలుండే నత్తిల్’ సినిమాతో ఇండస్ట్రీకి ఎంట్రీ ఇచ్చింది. ఆ తర్వాత తమిళ, మలయాళ చిత్రాల్లో నటించి ప్రేక్షకులను మెప్పించింది. ఇక ఇటీవల ‘మామన్’ మూవీతో వచ్చి బ్లాక్ బస్టర్ హిట్‌ను తన ఖాతాలో వేసుకుంది. ప్రస్తుతం ‘సంబరాల ఏటిగట్టు’ సినిమాతో టాలీవుడ్ ఇండస్ట్రీకి ఎంట్రీ ఇవ్వబోతుంది. మెగా హీరో సాయి ధరత్ తేజ్ హీరోగా నటిస్తుండగా.. రోహిత్ కెపి దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రాన్ని ప్రైజ్ షో ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై నిరంజన్ రెడ్డి, చైతన్య రెడ్డి నిర్మిస్తున్నారు.

ఇందులో ఐశ్వర్య లక్ష్మీ హీరోయిన్‌గా నటిస్తుండగా.. శ్రీకాంత్, జగపతి బాబు, సాయి కుమార్, అనన్య నాగళ్ల కీలక పాత్రలో కనిపించబోతున్నారు. రూ. 125 కోట్ల బడ్జెట్‌తో తెరకెక్కుతున్న ఈ సినిమా సెప్టెంబర్ 25న విడుదల కాబోతుంది. ఇదిలా ఉంటే.. తాజాగా, ఐశ్వర్య లక్ష్మికి సంబంధించిన వార్తలు సోషల్ మీడియాను షేక్ చేస్తున్నాయి. ఈ అమ్మడు ‘ఓజీ’ మూవీలో నటిస్తున్న అర్జున్ దాస్‌తో ప్రేమలో పడినట్లు పలు పుకార్లు షికారు చేస్తున్నాయి. గతంలో వీరిద్దరు ఓ వెబ్ సిరీస్ కోసం పని చేస్తుండగా.. ప్రేమించుకుంటున్నారు త్వరలో పెళ్లి చేసుకోబోతున్నారనే పుకార్లు జోరందుకున్నాయి.

ఈ క్రమంలో వారు స్పందించి క్లారిటీ ఇచ్చినప్పటికీ పుకార్లకు చెక్ పడలేదు. ఇప్పుడు మళ్లీ ఐశ్వర్య, అర్జున్ ప్రేమ వార్తలు వైరల్ అవుతున్నాయి. దీంతో ఈ విషయం తెలుసుకున్న నెటిజన్లు నిప్పు లేనిదే పొగ రాదంటూ వారి ప్రేమ నిజమే అని అంతా పలు రకాలుగా చర్చించుకుంటున్నారు. మొత్తానికి ఐశ్వర్య పెళ్లి చేసుకోబోతుందని సంబర పడుతున్నారు. ఇందులో నిజమెంత అనేది తెలియనప్పటికీ పలు వార్తలు నెట్టింట వైరల్ అవుతున్నాయి.